TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 85 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, ఫిబ్రవరి 25, 2024 | పేజీలు : 04 | వెల రూ. 5.00/-

## కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి

- ఛత్తీస్‌ఘడ్‌లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- ఘాటుగా విమర్శలు చేసిన ప్రధాని మోడీ



**రాయ్‌పుర్, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ అంటేనే బంధుప్రీతి, అవినీతి, బుజ్జగింపులకు కేరాఫ్ అని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశాభివృద్ధి ఆ పార్టీ అజెండాలోనే లేదని తూర్పారబట్టారు. ఆ పార్టీ విధానాల్లో మార్పు రాలేదన్నారు. విక్షిత్ భారత్, విక్షిత్ ఛత్తీస్‌గఢ్ కార్యక్రమంలో భాగంగా మోదీ రాయ్‌పుర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.34,400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'స్వాతంత్ర్యం వచ్చాక చాలా ఏళ్లు కాంగ్రెస్ పాలించింది. ఆ పార్టీ దృష్టి ఎప్పుడూ ప్రభుత్వాలను ఏర్పాటు చేయడంపైనే ఉండేది. దేశ భవిష్యత్తుపై ఆ పార్టీ నాయకులకు పట్టింపు లేదు. కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే నిర్ణయాలు తీసుకుంటుంది. ఇప్పటికీ కాంగ్రెస్ దశ, దిశ మారలేదు. బంధుప్రీతి, అవినీతి, అలకలు, బుజ్జగింపులు ఇవి తప్పా వేరే విషయంపై ఆలోచించదు. కాంగ్రెస్ నేతలు వారి కుమారులు, కుమార్తెల రాజకీయ భవిష్యత్తును రూపొందించడంలో బిజీగా ఉన్నారు. పేదలు, యువత, మహిళా సాధికారత తోనే అభివృద్ధి చెందిన దేశాన్ని నిర్మించవచ్చు. ఛత్తీస్‌గఢ్‌లో గత కాం గ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల పథకాన్ని నిలిపేసింది. మా ప్రభుత్వం ఆ పనుల్ని వేగవంతం చేసింది' అని మోదీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయ్, మంత్రులు పాల్గొన్నారు.

## టీడీపీ, జనసేన తొలి జాబితా విడుదల

- 94 టీడీపీ, 24 జనసేన అభ్యర్థులకు చోటు
- జనసేనకు 3 లోక్‌సభ స్థానాల కేటాయింపు
- యువత, మహిళలకు పెద్దపీట వేసిన టీడీపీ

తెలుగుదేశం, జనసేన పార్టీ ల తరఫున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతగా 94 చోట్ల పోటీ చేసే తెదేపా అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడించారు. పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తుండగా, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి బరిలో నిలబడ్డారు. **- అమరావతి, పీపుల్స్ మోటివేషన్**

3



## పవన్ పార్టీని విలీనం చేసుకుంటే మంచిది

- 24 సీట్లతో ఎవరితో యుద్ధం చేస్తారన్న సజ్జల

**విజయవాడ, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**



జనసేన అధ్యక్షుడు అనే దాని కంటే ఆ పార్టీని టీడీపీలో విలీనం చేసి టీడీపీ ఉపాధ్యక్ష పదవి తీసుకుంటే బాగుంటుందని పవన్ కల్యాణ్‌కు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సూచించారు. చంద్రబాబు ఇచ్చిన 24 సీట్లు తీసుకొని ఎవరి పై ఏం యుద్ధం చేస్తారని ప్రశ్నించారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన సజ్జల చంద్రబాబు, పవన్‌పై విమర్శలు చేశారు. టీడీపీ, జనసేన మొదటి జాబితాపై మాట్లాడిన సజ్జల... వారి వద్ద చెప్పుకోవడానికి ఏమీ లేదని ఏదోలా బీజేపీతో పొత్తు పెట్టుకోవాలన్న ఆరాటమే కనిపిస్తోందన్నారు. ఈ ఎపిసోడ్‌లో పవన్ చూస్తే జాలేస్తోందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఎన్ని సీట్లు ఇస్తే అవే తీసుకొని పార్టీ కేడర్‌కు, నమ్ముకున్న లీడర్‌లకు అన్యాయం చేశారని ఆరోపించారు. పార్టీని నడిపే సత్తా పవన్‌కు లేదన్న సజ్జల... ఆయన చంద్రబాబుకు ఎందుకు సపోర్ట్ చేస్తున్నారో తెలియదని ఎద్దేవా చేశారు. చివరకు ఆయన ఎక్కడ నుంచి పోటీ చేస్తారో కూడా చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నారని విమర్శించారు. ఓవైపు చంద్రబాబు మాత్రం పవన్‌ను ఆ పార్టీని మింగేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు సజ్జల. ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేసినా తమకు మాత్రం 175 సీట్లు ఖాయమన్నారు. వైసీపీ విజయం గ్యారంటీ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల పొత్తుల్లో భాగంగా జనసేన 24 స్థానాల్లో పోటీ చేయాలని నిర్ణయంచడంపై అధికార పక్షం నుంచి గట్టిగానే కౌంటర్‌లు వస్తున్నాయి. కనీసం పావలాకి కూడా పనికి రాదని తేల్చిన టీడీపీ 24 సీట్లు మాత్రమే ఇచ్చిందని సెటైర్లు పేల్చారు అంబటి రాంబాబు. ఛీ... పవన్ అంటూ ట్వీ చేస్తూ పల్లకి మోయడమే తప్ప పావలాకి కూడా పనికి రావాలని చంద్రబాబు తేల్చారంటూ విమర్శలు చేశారు.




## జనసంద్రంగా మేడారం జాతర

- అమ్మవార్ల వనప్రవేశంతో దర్శనానికి పోటెత్తిన జనం

**ములుగు, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు శనివారం వన ప్రవేశం చేయనుండడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. . మధ్యాహ్నం 3 గంటల నుంచి గ్దదెల శుద్ధి ప్రక్రియ మొదలై 5 నుంచి 6 గంటల మధ్య జరుగుతుంది.... ఈ కార్యక్రమం అయిపోగానే మేడారం మహాజాతర పూర్తయినట్లు గిరిజన పూజారులు అధికారికంగా ప్రకటిస్తారు. బుధవారం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు రాకతో మొదలైన మహాజాతర వన ప్రవేశంతో ముగుస్తుంది. సమ్మక్క, సారలమ్మను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి వనప్రవేశం చేయిస్తారు. ఇందుకోసం శనివారం మధ్యాహ్నం నుంచే గద్దెల దగ్గర పూజలు జరుగుతాయి. ఈ క్రమంలో అమ్మవార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. మూడురోజుల్లో కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చారని దేవాదాయశాఖ అధికారులు ప్రకటించారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి గ్దదెలపైకి తీసుకొచ్చిన బుధవారం 20 లక్షల మంది దాకా, సమ్మక్కను తీసుకొచ్చిన గురువారం 30 లక్షల మందికిపైగా, శుక్రవారం 50 లక్ష మందికి పైగా మేడారం వచ్చారని వెల్లడించారు. గురువారం నుంచి మేడారం చుట్టూ రెడ్డిగూడెం, ఊరట్టం, నార్లాపూర్, కన్నెపల్లి ఏరియాలన్నీ పూర్తిగా భక్తులతో నిండిపోయాయి. బుధవారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు మేడారం గ్దదెలు నిమిషం కూడా ఖాళీలేకుండా భక్తులతో నిండిపోయి ఉన్నాయి. ఇలా మూడు రోజుల్లో కలిపి సుమారు కోటి మందికి పైగా మేడారానికి వచ్చారని అధికారులు ప్రకటించారు. మహాజాతరకు శనివారం చివరి రోజు కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# కాంగ్రెస్ ఢిల్లీ గులామీని వదులుకోవాలి !

తెలంగాణలో కాంగ్రెస్ విజయం అన్నది కేవలం కెసిఆర్ వ్యతిరేకతతోనే అని కాంగ్రెస్ నేతలు ఎంత త్వరగా గుర్తిస్తే అంతమంచిది.అలాగే ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి పనులను పరుగులు పెట్టించాలి. నిర్ణయాలు త్వరితంగా తీసుకుంటూనే.. వాటి అమలును కూడా వేగవంతం చేసుకోవాలి. ఈ క్రమంలో కాంగ్రెస్ పెద్దలను అతిగా ఇక్కడ జోక్యం చేసుకోకుండా చూసుకోవాలి. గత వాసనలు వదిలించుకుంటే తప్ప ఇక్కడి రేవంత్ ప్రభుత్వం నిలదిక్కుకోలేదు. ఇక్కడి నిరుద్యోగ యువత, కళాకారులు, మేధావులు, జర్నలిస్టులు, సబ్బండ వర్గాలు తెలంగాణ ఏర్పాటుకు పోరాడారు. ఎందరో ఆత్మార్పణం చేశారు.. వారి పోరాటంతో తెలంగాణ సాకారమయ్యింది. అయితే అది తన ప్రతిభ వల్లనే అని, తను మృత్యుముఖంలోకి వెళ్లి వచ్చానని ప్రకటించుకోవడంతో పాటు, పదేళ్ల పాటు కెసిఆర్ నిరంకుశంగా పాలించారు. విర్రవీగిన పాపానికి మూల్యం చెల్లించారు. దాని ఫలితమే కరిమింగిన వెలగపండులాగా ఇప్పుడు అప్పుల కుప్పలు బయటపడ్డాయి. నాయకుల అవినీతి బయటపడుతోంది. ఈ విషయాలను గుర్తించి ఇచ్చిన హామీల అమలు కోసం చేసే కార్యక్రమంలో కాంగ్రెస్ పెద్దలను పదేపదే పాల్గొనేలా చేయడం వల్ల ప్రజల్లో విమర్శలపాలు కాకతప్పదు. కేవలం ఇక్కడి ప్రజలే తమ హీరోలుగా కార్యక్రమాలతో ముందుకు సాగాల్సి ఉంది. అదే రేవంత్ ప్రభుత్వానికి శ్రీరామరక్ష కానుంది. మల్లికార్జున ఖర్గే మొదలు, రాహుల్, సోనియా, ప్రియాంకలను పార్టీపరంగా ఢిల్లీకి వెళ్లి కలవడం వేరు..అదే పనిగా వారే ఇక్కడి కార్యక్రమాలను నిర్దేశించేలా చేసుకోవడం వల్ల ముప్పు ఉంటుందని గుర్తించాలి. గతంలో ప్రతిపనికి ఢిల్లీకి వెళ్లిన కారణంగానే కాంగ్రెస్ భ్రష్టుపుట్టి, ప్రాభవం కోల్పోయింది. గతానుభవాలను బట్టి నడుచుకోవాల్సి ఉంది. అందుకే తెలంగాణ పాలనలో వారికి దూరంగా నిర్ణయాలు జరగాలి. వారి ప్రమేయం పెరిగితే మొదటికే మోసం జరగగలదు. ఇప్పటికే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఢిల్లీ నుంచి పాలన అన్న విమర్శలు వస్తున్నాయి. రేపటి సిలిండర్, గృహజ్యోతి పథకాలను కూడా ఇక్కడి సామాన్యులతో ప్రారంభించి ఉంటే మరింతగా రేవంత్ ప్రతిభ పెరిగేది. ఎందుకంటే ఇండియా కూటమిలో లుకలుకలు ఇక్కడ ప్రభావం పడకుండా చూసుకోవాలి. అవకాశం వస్తే మింగేద్దామన్న రీతిలో బిజెపి, బిఆర్ఎస్ కాచుకుని ఉన్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలలో తాము 400కి పైగా సీట్లు గెలుచుకుని తీరతామని బీజేపీ ప్రకటిస్తోంది. వారసత్వ రాజకీయాలను గట్టిగా వ్యతిరేకిస్తోంది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఖర్గే ఉన్నా పెత్తనం సోనియా, రాహుల్‌దేనని తెలిసిందే. ఇప్పటికే కూటమి నుంచి నితీశ్ వైదొలిగారు. నీరసపడిన కాంగ్రెస్ ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నది. యూపిలోని అమేథీని ఇప్పటికే కోల్పోగా, రాయబరేలిలో కూడా విజయం కష్టమే. కాంగ్రెస్ ముక్త రాజకీయాలను మోడీ బలంగా తీసుకుని వెళుతున్నారు. కాంగ్రెస్ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో కనీసం 50కి పైగా సీట్లనైనా కైవసం చేసుకోగలదా అన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 2014 లోక్‌సభ ఎన్నికలను తీసుకుంటే.. కేవలం 44 సీట్లు మాత్రమే కాంగ్రెస్‌కు దక్కాయి. కాంగ్రెస్ స్వతంత్ర భారత సార్వత్రిక ఎన్నికల్లో ఇంత తక్కువ సీట్లను మాత్రమే గెలుచుకోవడం అదే మొదటిసారి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో కూడాకాంగ్రెస్ పరిస్థితి మెరుగు పడలేదు. 2014లో కంటే కేవలం 8 సీట్లు మాత్రమే అదనంగా గెలుచుకోగలిగింది.. కేరళ, తమిళనాడులో అధికార పార్టీలతో పొత్తు పెట్టుకుని పోటీ చేయడం వల్లే 2019లో 52 సీట్లను కాంగ్రెస్ గెలుచుకోగలిగింది. 2024 సార్వత్రిక ఎన్నికలలో సైతం కేరళ, బహుశా తెలంగాణ మినహా మరే రాష్ట్రంలోనైనా కాంగ్రెస్ గెలుచుకోగల సీట్ల సంఖ్య రెండంకెలలో ఉండటమనేది కష్టమని ఒపీనియన్ పోల్స్ దాదాపుగా అన్నీ ఘోషిస్తున్నాయి. 2014లోనూ, 2019లోనూ కేంద్రంలో బీజేపీ అధికారానికి రావడానికి కాంగ్రెస్ స్వయంకృత రాజకీయాలే కారణం. ఈ నిజాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు త్వరగా గుర్తించాలి. ఇక్కడ కాంగ్రెస్ ముసుగు ఉన్నా ప్రజలు మాత్రం కేవలం కెసిఆర్, బిజెపి వ్యతిరేకతతో గెలిపించారని తెలుసుకోవాలి. అలా తెలుసుకుని తమ రాజకీయాలన్నీ ఉద్యమ పోరాటాల చుట్టూ సాగించాలి. అప్పుడే తెలంగాణలో మెరుగైన ఫలితాలు వస్తాయి. ఎందుకంటే ఇప్పటికే బిజెపి బిఆర్ఎస్ వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేసింది. బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా దేశానికి లాభం లేదని వాదిస్తోంది. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లేనని వాదిస్తోంది. కవితకు సిబిఐ సమన్లు పంపడం ద్వారా బిఆర్ఎస్‌తో ఎలాంటి పొత్తు లేదని చెబుతోంది. కర్నాటక పరిస్థితులు వేరు. తెలంగాణ ప్రజలు వేరు. తెలంగాణలో ప్రజలు సెంటిమెంట్‌కు విలువనిస్తారు. అది చేజారకుండా చూసుకోవాల్సిన బాధ్యత సిఎం రేవంత్ రెడ్డికి, ఆయనతో పాటు అధికారం పంచుకున్న బృందానికి ఉంది. ఉద్యమకారులు, అమరుల కుటుంబాలు, పోరాటయోధులను ఆలంబనగా చేసుకుని వారి కార్యక్రమాలు సాగాలి. మేధావుల సూచనలు,సలహాలు తీసుకోవాలి. గృహజ్యోతి, సిలిండర్ పథకాలకు కూడా వీరినే హీరోలుగా తీసుకుని అమలు చేయాలి. అంతేగానీ ప్రియాంక రాకవల్ల మైలేజీ వస్తుందని అనుకుంటే పొరపాటే. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటిని సత్వరంగా పరిష్కరించే క్రమంలో సొంతంగా నిర్ణయాలు ఉండాలి. అదేపనిగా ఢిల్లీ యాత్రలను మానుకోవాలి. అవసరమైతే లోపాయకారిగా హాట్‌లైన్‌లో మాట్లాడుకోవాలి. అప్పుడే రేవంత్‌పై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది. కెసిఆర్ చేసిన తప్పులను చేయకుండా ముందుకు సాగాలి. అన్ని వర్గాలకు తాము అండగా ఉన్నామని చెప్పడం వేరు..ఆచరించి చూపడం వేరు. రైతుబంధు, కాళేశ్వరం,గొర్రెల పథకంలో దుబారాను, అవినీతిని బయటపెట్టి నిలదీయగలిగితే ప్రజలు హర్షిస్తారు. అదేపనిగా విమర్శలతో కాలం గడిపితే కూడా ప్రజలు ఆదరించారు. ఈ జాగ్రత్తలు తీసుకుని ముందుకు సాగితేనే రేవంత్ రెడ్డి సమర్థమైన సిఎంగా రాణిస్తారు.

# అమరావతిపై ఇక దాగుడుమూతల తగవు

- పంతాలకు పోతే నష్టపోయేది ఎపి ప్రజలే
- రాజధాని కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలి

**అమరావతి, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

అమరాతి విషయంలో సిఎం జగన్ తప్పటడుగులు వేశారని కోర్టులు, కేంద్రం చెప్పినా జగన్ ప్రభుత్వం మాత్రం తప్పుదిద్దుకునే ప్రయత్నాల్లో లేదు. విశాఖ రాజధాని అని చెబుతున్నవారు మూడేళ్ల క్రితమే ఆ పని చేసివున్నా ఈ పాటికి ఎపికి ఓ రాజధాని అనేది ఉండేది. విశాఖను కూడా రాజధాని చేసుకుంటే అడ్డుకునే వారు ఉండేవారు కాదు. కానీ మూడు రాజధానుల పేరుతో ఆడిన నాటకాలు ఎపి పురోభివృద్దిని దెబ్బతీసాయి. రాజధాని అన్నది లేకుండా చేశాయి. అందుకే దానిని సరిదిద్దు కోవాలని వివిధ పార్టీల నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇంకా దీనిని కొనసాగించడం వల్ల లాభం లేదన్న విషయం గత నాలుగేళ్లుగా అయినా సిఎం జగన్‌కు అర్థం అయివుండాలని అన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా మూడు రాజధానులతో ప్రజలను గందరగోళంలోకి నెట్టేశారని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి దోహదపడి ఉంటే బాగుండేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. ఎన్నికల వేళ దీనిపై ప్రజలు నిలదీయాలని అన్నారు. ఈ విషయాన్ని తేలికగా తీసుకోవద్దన్నారు. రాజధాని లేని రాజ్యం లాగా ఆంధ్రప్రద్రేవ్ కొనసాగడం ఎంతమాత్రం సరికాదన్నారు. గత ప్రభుత్వంపై కక్షతో ఇలాంటి కీలక విషయంలో తీసుకున్న నిర్ణయాలు ప్రజల భవిష్యత్‌ను అంధకారంలో పడేశాయని అన్నారు. అమరావతి కోసం కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. అమరావతి రాజధాని కోసం కేంద్రంతో పోరాడాలని కాంగ్రెస్ నేతలు వైఎస్ షర్మిల, తులసిరెడ్డిలు కూడా డిమాండ్ చేశారు. తాము అమరావతికి కట్టుబడి ఉంటామని అన్నారు. అమరావతిని పక్కన పెట్టడంతో ఎపికి పెట్టుబడులు వెనక్కి పోయాయని టిడిపి నేతలు ధూళిపాళ్ల నరేంద్ర, ప్రత్తిపాటి పుల్లారావులు అన్నారు. రైతుల ఆందోళనతో జై అమరావతి నినాదం హోరెత్తింది.. అమరావతే తమ అంతిమ లక్ష్యం అంటూ అక్కడి రైతులు, మహిళలు, కూలీలు ఉద్యమ పిడికిలి బిగించారు. ఎన్ని అవమానాలు ఎదురైనా.. అడ్డంకులు కల్పించినా.. కేసులు పెట్టినా అడుగులు వెనకకు పడవంటూ తెగేసి చెప్పారు. రైతులు, మహిళలు దీక్ష చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని నినదించారు. ఏకైక రాజధానిగా అమరావతినే కొనసాగించాలన్న డిమాండ్‌తో ఉద్యమిస్తున్న రైతులు, మహిళలు అదే పట్టుదల కొనసాగిస్తున్నారు. ఈ ఉద్యమ లక్ష్యాన్ని గుర్తించి ప్రభుత్వం తక్షణం తన విధానాన్ని సమీక్షించుకోవాలని ఆయా పార్టీల నేతలు సూచించారు. అమరావతి రాజధాని గ్రామం వెలగపూడిలో దీక్ష కొనసాగిస్తున్నారు. అమరావతి ప్రజాదీక్ష పేరుతో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో వైసీపీ మినహా అన్ని రాజకీయ పక్షాలు మద్దుతు తెలిపాయి. అలానే ప్రజా, కులసంఘాలు తమ మద్దతు తెలియజేశాయి. ప్రభుత్వం మూడురాజధానుల బిల్లుల్ని మళ్లీ తేస్తే.. తాడోపేడో తేల్చుకునేవరకూ విశ్రమించబోమని రైతులు తేల్చిచెప్పారు. అమరావతి సాధన ప్రతిజ్ఞ..పాలనా రాజధానిగా అమరావతిని ప్రకటించే వరకు తమ పోరు ఆపేది లేదని దళిత జేఏసీ నేతలు చెప్పారు. రైతులు, మహిళలు తలపెట్టిన దీక్షలకు అన్ని పార్టీలకు చెందిన మహిళా నేతలు తమ మద్దతు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా పంతాలకు పోకుండా చూడాల్సి ఉంది. ఇకపోతే ప్రబుత్వం కూడా ఖచ్చింతంగా నిర్ణయం ప్రకటించాలి. రోజుకో మాట మాట్లారాదు. మంత్రులు ఒకమాట, సజ్జల ఒకమాట మాట్లాడుతూ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. తాము విశ్వాఖకే కట్టుబడి ఉన్నామంటున్న వారు మిగతా విషయాలు మాట్లాడకుండా రాజధానిని తరలించే ప్రయత్నాలు చేయాలి.

# సంతోషం అంతా మన చేతుల్లోనే ! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

సంతోషంగా ఉండటమనేది మనం ఎంత సంపాదించామనే దానిపై ఆధారపడి ఉండదు. సంతోషమన్నది మన మానసిక ప్రవర్తనను బట్టి ఉంటుంది. మనస్సులో ఆనందంగా ఉండాలన్న సంకల్పం ఉంటే అందుకు అడుగు పడుతుంది. ప్రతి విషయానికి ఆందోళన చెందితే...డబ్బు, స్వార్థం కోసం తంటాలు పడితే ఆనందం ఆవిరైపోయింది. ఎన్ని ఆధునిక పరికరాలు మన వద్ద ఉన్నాయనే దానిపైనా ఉండదు. అవసరాన్ని బట్టి భారమైన విషయాల్ని తేలిగ్గా భావించాలి. జీవితంలో చేసిన తప్పులన్నీ క్షమించేయాలి. స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగవులు మానాలి. మనం మానవ మాత్రులమని గుర్తించాలి. బాధ కలిగించే సంఘటనలు జీవితంలో ఎన్నో జరుగుతాయి. పగలు, ప్రతీకారాలు సంతోషాన్నివ్వవు. పగ అంటే తలపై ఎంతో భారంతో ఒక కొండ పైకి ఎక్కుతున్నట్టే! బరువంతా దింపుకొంటే కొండ ఎక్కడం తేలిక. అవసరాన్ని బట్టి మన డబ్బు, శారీరక శ్రమ, మానసిక శ్రమ, మన సమయాన్ని ఇతరులకివ్వాలి. ఇతరుల విజయం, సంతోషం కోసం పాటుపడాలి. అనాథలకు సేవ చేయడంలో సంతోషం దాగి ఉంటుంది. 'సొంత లాభం కొంత మానుకు పొరుగు వానికి తోడు పడవోయ్... అన్న గురజాడ మాటలను చేతల్లో చూపెడితే సంతోషం జాడ తెలుస్తుంది. ఇతరులు సంతోషం కోసం చెట్టు ఫలాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం ఆవు పాలిస్తుంది. ఇతరుల సంతోషం కోసం నది నీరిస్తూ ప్రవహిస్తుంది. అందుకే, ఇతరులు సంతోషం కోసం కొంతైనా మనిషన్న వాడు కృషిచేయాలి. అప్పుడే మానవ జన్మకు సార్థకత.

# పవన్ ప్యాకేజీ కోసమే 24 సీట్లు

- సీట్ల షేరింగ్‌పై మంత్రి రోజా ఎద్దేవా

**తిరుపతి, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**




పవన్ కళ్యాణ్ పార్టీ ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదని, కేవలం చంద్రబాబును మోయడానికే అన్నట్లుగా ఉందని మంత్రి రోజా ఎద్దేవా చేశారు. పవన్ పావలా సీట్లు కూడా తెచ్చుకోలేకపోయారని మంత్రి ఆర్కే రోజా ఎద్దేవా చేశారు. శనివారం మంత్రి ఆర్కే రోజా తిరుపతిలో మీడియాతో మాట్లాడారు. '24 సీట్లకే పవన్ ఎందుకు తల ఊపారో చెప్పాలి. ఏ ప్యాకేజీ కోసం 24 సీట్లకు తల వంచారో పవన్ చెప్పాలి. పవర్ స్టార్.. పవర్‌లేని స్టార్ అయ్యారు. ఎవరితో పొత్తుపెట్టుకోవాలో తెలియని గందరగోళం వారిది. పవన్ ఎక్కడ నుంచి పోటీ చేయాలో తెలియని దుస్థితి. రాష్ట్ర భవిష్యత్తు గురించి చంద్రబాబు ఏనాడైనా ఆలోచించారా?' అని మంత్రి రోజా మండిపడ్డారు. 'టీడీపీ-జనసేన కార్యకర్తలు ఏడుస్తున్నారు. పవర్ షేరింగ్, సీట్ షేరింగ్ అన్నాడు. పావలా షేర్ కూడా సీట్లు తెచ్చుకోలేదు. కుక్క బిస్కెట్లు వేస్తే తోక ఊపినట్లు సీట్లు జనసేన పార్టీ నాయకులు ఉన్నారు. పవర్ స్టార్ అంటూ.. పవర్ లేని స్టార్ పవన్ కళ్యాణ్‌కు పొత్తు పెట్టుకోవడం ద్వారానే అర్థం అయ్యింది. 118 సీట్లు ప్రకటించినా ఇంకా గందరగోళం నెలకొంది. పవన్ కళ్యాణ్ ఎక్కడ నుంచి పోటీ చేస్తారో తెలియని పరిస్థితి. రాష్ట్ర భవిష్యత్ కోసం పొత్తు అంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. రాష్ట్రం విడిపోయాక చంద్రబాబుకు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశాడు. ఏ రోజు ప్రజలకు మంచి చేయలేదు.

# రాజ్యసభకు తిరిగి ఎన్నిక

- అధికులకు క్రిమినల్ చరిత్ర

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

రాజ్యసభకు తిరిగి ఎన్నికైన వారికి క్రిమనల్ చరిత్ర ఉందని తేలింది. 2004 నుంచి 2019 మధ్య తిరిగి ఎన్నికైన 23 మంది ఎంపిల్లో 12 మందిపై క్రిమినల్ కేసులున్నాయని ఎన్నికల సంబంధిత డేటాను విశ్లేషించే సంస్థ 'అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్' (ఎడిఆర్) వెల్లడించింది. 12 మందిలో తొమ్మిది మంది ఎంపిలపై హత్య, హత్యాయత్నం, దోపిడీ సహా తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని పేర్కొంది. 2004-2019 మధ్య అభ్యర్థుల ఎన్నికల అఫిడవిట్‌లను విశ్లేషించి ఈ నివేదికను రూపొందించినట్లు తెలిపింది. జాబితాలో చేర్చబడిన 23 మంది ఎంపిలలో 52 శాతం మంది తమపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, 39 శాతం మంది ఎంపిలపై తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోద య్యాయని పేర్కొంది. పార్టీల వారీగా గణాంకాలను కూడా ఈ నివేదికలో సమర్పించారు. బిజెపికి తిరిగి ఎన్నికైన 17 మంది ఎంపిలలో ఏడుగురు (41 శాతం), ముగ్గురు కాంగ్రెస్ (100 శాతం) ఎంపిలు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఆల్ ఇండియా మజ్లిస్-ఇ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (ఏఐఎంఐఎం) నుండి ఎన్నికైన ఒకరు, శివసేనకు చెందిన ఓ ఎంపిలు తమపై ఉన్న క్రిమినల్ కేసులను అఫిడవిట్‌లో ప్రకటించారు. తిరిగి ఎన్నికైన ఎంపిలలో నలుగురు తమ విద్యార్హతలను 10వ తరగతి, 12వ తరగతి మధ్య ఉన్నట్లు ప్రకటించగా, 18 మంది గ్రాడ్యుయేషన్, అంతకంటే ఎక్కువ విద్యార్హత ఉన్నట్లు తెలిపారు. వారిలో ఒకరు డిఎ÷-లోమా హోల్డర్ అని ప్రకటించారు. ఈ ఎంపిలలో 19 మంది వయస్సు 51 నుండి 80 సంవత్సరాల మధ్య ఉండగా, నలుగురి వయస్సు 40 నుండి 50 ఏళ్ల మధ్య ఉంది. తిరిగి ఎన్నికైన 23 మంది ఎంపిలలో కేవలం ముగ్గురు మాత్రమే మహిళలు ఉన్నారు. 2004లో ఈ ఎంపిల సగటు ఆస్తి విలువ రూ.1.52 కోట్లు ఉండగా, 2009 నాటికి రూ.3.46 కోట్లుకి చేరుకుంది. 2014లో రూ.9.85 కోట్లు, 2019లో రూ.17.51 కోట్లకు చేరుకున్నట్లు నివేదిక తెలిపింది. 2004 నుండి 2019 మధ్య వీరి సగటు ఆస్తి వృద్ధి రేటు రూ.15.98 కోట్లుగా ఉంది.

# ప్రవేశ పరీక్షల కాలం ఇది

**సబ్జక్టుపై పట్టు సాధిస్తేనే సీటు సాధ్యం**

**హైదరాబాద్, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

ఈ పోటీ ప్రపంచంలో ఉన్నత విద్య కోర్సులను ఉత్తమ విద్యాసంస్థల్లో చదివితేనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. అందుకే చాలా మంది అత్యుత్తమ విద్యాసంస్థల్లో చదువుకోవాలని పాఠశాల స్థాయి నుంచే కలలు కంటారు. వీటిని నిజం చేసుకోవాలంటే ఏదో ఒక పోటీ పరీక్షలో ఉన్నతమైన ర్యాంకు సాధించక తప్పదు. కొన్ని రోజుల తేడాతో అనేక పరీక్షలన్నీ వేసవి కాలంలో ఒకేసారి ఉంటాయి. ముందస్తు ప్రణాళికలు లేకుంటే విద్యార్థులు మంచి మార్కులు సాధించడం కష్టంగా మారుతుందని నిపుణులు అంటున్నారు. ఇప్పటికే అనేక సెట్‌లకు సంబంధించిన నోటిఫికేషన్లు విడుదల య్యాయి. వీటిలో దేనికి సన్నద్ధం కావాలో విద్యార్థులు ముందుగా నిర్ణయించుకోవాలి. పదో తరగతి వారికి పాలిటెక్నిక్, టీఎస్ ఆర్‌జేసీ, ఇంటర్ పూర్తి చేసిన వారికి సెట్ తదితర పరీక్షలు ఉండగా డిగ్రీ వారికి ఐసెట్, ఎడ్‌సెట్, లాసెట్, ఓయూ, కేయూ సెట్, కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు సంబంధించిన సెట్, బీటెక్, బీ ఫార్మసీ పూర్తి చేసిన వారికి పీజీఈసెట్ తదితర పోటీ పరీక్షలుంటాయి. ఇంటర్‌తో యూజీడీపీఈడీ (అండర్‌గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్), డిగ్రీ పట్టాతో బీపీఎడ్ కోర్సులకు సంబంధించిన ప్రవేశ పరీక్షలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైంది. దీని కోసం వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. న్యాయశాస్త్రంలో ఆసక్తి ఉన్న వారు చేసే లాసెట్ అడ్మిషన్లకు షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రంలోని లా కళాశాలల్లో ఎల్‌ఎల్‌బీ, ఎల్‌ఎల్‌ఎం కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన లాసెట్, పీజీ లాసెట్ షెడ్యూల్ విడుదలైంది. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తారు. వివిధ సెట్లకు షెడ్యూల్‌ను కూడా అధికారులు విడుదల చేశారు. దీని కోసం వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

# మళ్లీ వైసీపీనే ప్రజలు గెలిపిస్తారు

**అమరావతి, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని చూసి తమకు ఓటు వేయాలన్నారు మంత్రి గుడివాడ అమర్నాథ్. ఈ సందర్భంగా టీడీపీ-జనసేన పొత్తులపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. టీడీపీ, జనసేన తమ పొత్తు చూసి ఓటు వేయాలని చెబుతున్నారని విమర్శించారు. కాగా.. రాష్ట్రంలో ప్రజలు వైసీపీని రెండోసారి అధికారంలోకి తీసుకొస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి అభ్యర్థుల తొలి జాబితాతో జనసేన, టీడీపీ బలహీనతలు బయటపడ్డాయని మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆరోపించారు. తుప్పు పట్టిన సైకిల్, పగిలిపోయిన గ్లాస్ కు గోల్డ్ కోటింగ్ వేసుకుని జనం ముందుకు వచ్చారని దుయ్యబట్టారు. టీడీపీ-జనసేనది సోషల్ ఇంజనీరింగ్ కాదు, ప్యాకేజీ ఇంజనీరింగ్ అని విమర్శించారు. వారి ప్రకటనలో సామాజిక న్యాయం ఎక్కడా కనిపించలేదని మంత్రి తెలిపారు. ఎంత మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఇచ్చారో జస్టిఫై చేసుకోవాలని మంత్రి గుడివాడ అమర్నాథ్ సూచించారు. పొత్తు మాత్రమే మా బలం అని చెప్పుకునే పరిస్థితుల్లో జనసేన, టీడీపీ ఉన్నాయని అన్నారు. 24 సీట్లకే పరిమితం అయినందుకు జన సైనికులకు పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం | ఫిబ్రవరి | 25 | 2024



# టీడీపీ, జనసేన తొలిజాబితా విడుదల






- 94 టీడీపీ, ,24 జనసేన అభ్యర్థులకు చోటు
- జనసేనకు 3 లోక్‌సభ స్థానాల కేటాయింపు
- యువత, మహిళలకు పెద్దపీట వేసిన టీడీపీ

**అమరావతి, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

తెలుగుదేశం, జనసేన పార్టీ ల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. తొలి విడతగా 94 చోట్ల పోటీ చేసే తెదేపా అభ్యర్థుల పేర్లను చంద్రబాబు వెల్లడించారు. పొత్తులో భాగంగా జనసేన 24 అసెంబ్లీ స్థానాలు, 3 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ హిందూపురం, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తుండగా, జనసేన ముఖ్య నేత నాదెండ్ల మనోహర్ తెనాలి నుంచి బరిలో నిలబడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలిసి విడుదల చేసిన తొలి విడత అభ్యర్థుల జాబితాలో చాలా విశేషాలు ఉన్నాయంటున్నాయి ఆపార్టీ వర్గాలు. ఇందులో టీడీపీ 94 మందికి ఈ లిస్ట్‌లో చోటు కల్పించగా... 24 స్థానాల్లో పోటీ చేయబోతున్న జనసేన కేవలం ఐదుగురు పేర్లు మాత్రమే వెల్లడించింది. మిగతా వారి వివరాలు త్వరాలనే చెబుతామంటున్నారు పవన్ కల్యాణ్. 94 మందితో కూడిన టీడీపీ మొదటి జాబితా పరిశీలిస్తే జాగ్రత్తగా జాబితా విడుదల చేసినట్టు చెబుతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు, గతంలో హామీ ఇచ్చినట్టు యువతకు కూడాచోటు కల్పించారు. మహిళలకు తగిన స్థాయిలో స్థానం ఇచ్చారు. టీడీపీ ప్రకటించిన జాబితాలోని 94 మందిలో 23 మంది కొత్తవారికి పోటీ చేసే అవకాశం కల్పించింది. చాలా వేదికలపై యువతు చోటు కల్పిస్తామని చంద్రబాబుతోపాటు లోకేష్ కూడా చెప్పారు. ఈసారి రాజకీయం మనదేనంటూ యువతను ప్రోత్సహించారు. అన్నట్టుగానే ప్రస్తుతం విడుల చేసిన జాబితాలో 23 మందికి స్థానం కల్పించారు. ఈ జాబితాలో 25 నుంచి 35 ఏళ్లు ఉన్న వాళ్లు ఇద్దరు ఉన్నారు. 36 నుంచి 45 మధ్య వయసు కలిపిన నేతలు 22 మంది ఉన్నారు. 46 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న వాళ్లు 55 మందికి చోటు దొరికింది. 60 ఏళ్లకు పైబడిన వాళ్ల సంఖ్య 20గా ఉంది. మొదటి జాబితాలో ప్రకటించిన లిస్ట్‌లో 13 మంది మహిళలకు చోటు దక్కింది. ఈ జాబితాలో పీజీలు చదివిన వారు 28 మంది ఉంటే... డిగ్రీ చదివిన వాళ్లు 50 మంది ఉన్నారు. డాక్టర్లు ముగ్గురు, పీహెచ్‌డీలు చేసిన వాళ్లు ఇద్దరు. ఒకరు ఐఏఎస్ ఆఫీసర్ ఉన్నారు. ఈ జాబితా తయారీలో చాలా అధునాతనమైన పద్దతులను ఉపయోగించి అభ్యర్థులను ఎంపిక చేశామంటున్నారు చంద్రబాబు. కోటీ 3 లక్షల 33 వేల మందికిపైగా ప్రజల అభిప్రాయాలు తీసుకొని అభ్యర్థుల వడపోత జరిగిందన్నారు.

**జనసేన అభ్యర్థులు..**

నెల్లిమర్ల- లోకం మాధవి
అనకాపల్లి- కొణతాల రామకృష్ణ
రాజానగరం- బత్తుల బలరామకృష్ణ
కాకినాడ రూరల్- పంతం నానాజీ
తెనాలి- నాదెండ్ల మనోహర్

తెదేపా అభ్యర్థుల జాబితా..

ఇచ్ఛాపురం- బెందాళం అశోక్
టెక్కలి-అచ్చెన్నాయుడు
ఆమదాలవలస-కూన రవికుమార్
రాజాం-కోండ్రు మురళి
కురుపాం - తొయ్యక జగదీశ్వరి
పార్వతీపురం - విజయ్ బోనెల
సాలూరు - గుమ్మడి సంధ్యారాణి
బొబ్బిలి-ఆర్ఎస్‌వీకేకే రంగారావు (బేబి నాయన)
గజపతినగరం - కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం - అదితి గజపతిరాజు
విశాఖ ఈస్ట్ - వెలగపూడి రామకృష్ణబాబు
విశాఖ వెస్ట్ - పీజీవీఆర్ నాయుడు
అరకు - సియ్యారి దొన్ను దొర
పాయకరావుపేట - వంగలపూడి అనిత
నర్సీపట్నం - చింతకాయల అయ్యన్నపాత్రుడు
తుని-యనమల దివ్య
పెద్దాపురం - నిమ్మకాయల చినరాజప్ప
అనపర్తి - నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి
ముమ్మిడివరం - దాట్ల సుబ్బరాజు
పి.గన్నవరం - రాజేశ్ కుమార్
కొత్తపేట - బండారు సత్యానంద రావు
మండపేట - జోగేశ్వరరావు
రాజమండ్రి సిటీ - ఆదిరెడ్డి వాసు
జగ్గంపేట - జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ)
ఆచంట - పితాని సత్యనారాయణ
పాలకొల్లు - నిమ్మల రామానాయుడు
ఉండి - మంతెన రామరాజు
తణుకు - అరిమిల్లి రాధాకృష్ణ
ఏలూరు - బడేటి రాధాకృష్ణ
చింతలపూడి - సోంగ రోషన్
తిరువూరు - కొలికపూడి శ్రీనివాస్
నూజివీడు - కొలుసు పార్థసారథి
గన్నవరం - యార్లగడ్డ వెంకట్రావు
గుడివాడ - వెనిగండ్ల రాము
పెడన - కాగిత కృష్ణ ప్రసాద్
మచిలీపట్నం - కొల్లు రవీంద్ర
పామర్రు - వర్ల కుమార రాజ
విజయవాడ సెంట్రల్ - బోండ ఉమ
విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహన రావు
నందిగామ - తంగిరాల సౌమ్య
జగ్గయ్యపేట - శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య
తాడికొండ - తెనాలి శ్రవణ్ కుమార్
మంగళగిరి - నారా లోకేశ్
పొన్నూరు - ధూళిపాళ్ల నరేంద్ర
వేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబు
రేపల్లె - అనగాని సత్యప్రసాద్
బాపట్ల - వి.నరేంద్ర వర్మ
ప్రత్తిపాడు(ఎస్సీ) - బూర్ల రామాంజినేయులు
చిలకలూరిపేట - ప్రత్తిపాటి పుల్లారావు
సత్తెనపల్లి - కన్నా లక్ష్మీనారాయణ
వినుకొండ - జీవీ ఆంజనేయులు
మాచర్ల - జూలకంటి బ్రహ్మానందరెడ్డి
యర్రగొండపాలెం (ఎస్సీ) - గూడూరి ఎరిక్సన్ బాబు
పర్చూరు - ఏలూరి సాంబశివరావు
అద్దంకి - గొట్టిపాటి రవికుమార్
సంతనూతలపాడు (ఎస్సీ) - బొమ్మాజి నిరంజన్ విజయ్‌కుమార్
ఒంగోలు - దామచర్ల జనార్దనరావు
కొండపి - డోలా బాల వీరాంజనేయస్వామి
కనిగిరి - ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
కావలి - కావ్య కృష్ణారెడ్డి
నెల్లూరు సిటీ - పి. నారాయణ
నెల్లూరు రూరల్ - కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి
గూడూరు (ఎస్సీ) - పాశం సునీల్‌కుమార్
సూళ్లూరుపేట (ఎస్సీ) - నెలవేల విజయశ్రీ
ఉదయగిరి - కాకర్ల సురేశ్
కడప - మాధవిరెడ్డి
రాయచోటి - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి
పులివెందుల- మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి
మైదుకూరు - పుట్టా సుధాకర్ యాదవ్
ఆళ్లగడ్డ - భూమా అఖిలప్రియ
శ్రీశైలం - బుడ్డా రాజశేఖర్‌రెడ్డి
కర్నూలు - టీజీ భరత్
పాణ్యం - గౌరు చరితా రెడ్డి
నంద్యాల - ఎన్ఎండీ ఫరూక్
బనగానపల్లి - బీసీ జనార్దనరెడ్డి
డోన్ - కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి
పత్తికొండ - కేఈ శ్యాంబాబు
కోడుమూరు - బొగ్గుల దస్తగిరి
రాయదుర్గం - కాలవ శ్రీనివాసులు
ఉరవకొండ - పయ్యావుల కేశవ్
తాడిపత్రి - జేసీ అస్మిత్ రెడ్డి
శింగనమల (ఎస్సీ) - బండారు శ్రావణి శ్రీ
కల్యాణదుర్గం - అమిలినేని సురేంద్రబాబు
రాప్తాడు - పరిటాల సునీత
మడకశిర (ఎస్సీ) - ఎం.ఈ. సునీల్‌కుమార్
హిందూపురం - నందమూరి బాలకృష్ణ
పెనుకొండ - సవిత
తంబళ్లపల్లె - జయచంద్రారెడ్డి
పీలేరు - నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి
నగరి - గాలి భానుప్రకాశ్
గంగాధర నెల్లూరు (ఎస్సీ) - డాక్టర్ వీఎం. థామస్
చిత్తూరు - గురజాల జగన్ మోహన్
పలమనేరు - ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి
కుప్పం - నారా చంద్రబాబు నాయుడు

## పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచని పటాన్ చెరు

- బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు

**సంగారెడ్డి, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

పాలకుల చిత్తశుద్ధి లోపంతోనే ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం పఠాన్ చెరు ఏలాంటి అభివృద్ధి చెందలేదని బీజేపీ మాజీ ఎమ్మెల్యే రఘుందన్ రావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఈదుల నాగులపల్లిలో రైల్వే టెర్మినల్ భూసేకరణ వద్దే ఆగిపోవటం విచారకరమన్నారు. 153 కిలోమీటర్ల రింగ్ రోడ్డు నిర్మాణం సాధ్యమైనా కొల్లూరు వద్ద కిలోమీటర్ సర్వీస్ రోడ్డును ఇవ్వలేకపోవటం బాధాకరమన్నారు. స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి రియల్ ఎస్టేట్ మీద ఉన్న ప్రేమ సర్వీస్ రోడ్డు నిర్మాణం పై లేదని మండిపడ్డారు. పటాన్ చెరులో గొప్ప లాండ్ బ్యాంకు ఉన్నా ఐటి సెజ్ అభివృద్ధి చేయలేదన్నారు. లక్డారంలో క్రషర్లు రూపంలో గుట్టలను, కొండలను కరిగించేశారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి లేదన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీకే ప్రజలు పట్టం కడతారని రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు.

## ఢిల్లీ శివారులోనే రైతుల మకాం

- వంటావార్పూ అక్కడే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

దేశ రాజధాని ఢిల్లీలో రైతుల ఆందోళన కొనసాగుతున్నది. తమ డిమాండ్లు నెరవేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు తెగేసి చెబుతున్నారు. ఈ మేరకు ఢిల్లీ, పంజాబ్-హర్యానా సరిహద్దుల్లోనే వారు మకాం వేశారు. కావాల్సిన సరుకు సరంజామా అంతా వెంట తెచ్చుకుని బార్డర్‌లో తిష్టవేశారు. అక్కడే వండుకుతిని గుడారాల్లో తలదాచుకుంటున్నారు. తాము పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, గత ఆందోళనల సందర్భంగా తమపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. రైతుల డిమాండ్లపై చర్చకు సిద్ధమంటూనే ప్రభుత్వం తాత్సారం చేస్తూ వస్తున్నది. గతంలోలా రైతులు రాజధానిలోకి చొచ్చుకురాకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. పంజాబ్-హర్యానా నడుమగల శంభు సరిహద్దులో రైతులు వాహనాలపైనే వంట చేసుకుంటున్న దృశ్యాలను కింది వీడియోలో చూడవచ్చు.

## త్వరగా యాదాద్రి పనుల పూర్తి

- అధికారులకు భట్టి ఆదేశాలు

**నల్లగొండ, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్ర మంత్రుల బృందం పవర్‌ప్లాంట్‌ను సందర్శించింది. బేగం పేట నుంచి హెలికాప్టర్లో విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్, ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వీర్లపాలెం వద్ద ఉన్న యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు చేరుకున్నారు. వీరికి సీఎండీ రిజ్వీ, కలెక్టర్ హరిచందన, ఎస్పీ చందన దీప్తి స్వాగతం పలికారు. ముందుగా ఎ÷-లాంట్‌లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎండీ గెస్ట్ హౌస్‌లో ఉన్నతధికారులతో ప్రాజెక్టు పనులపై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. పెండింగ్ ప్రాజెక్టులపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. ప్రాజెక్టు పనులకు సంబంధించి నిర్లక్ష్యం, ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలు జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఢిల్లీకి తెలంగాణ బిజెపి నేతలు

- సీట్ల కేటాయింపుపై పెద్దలతో చర్చ

**హైదరాబాద్, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీకి తెలంగాణ బీజేపీ నేతలు వెళ్లనున్నారు. సీట్ల కేటాయింపులపై చర్చించనున్నారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ (ఃజీనిటతి ÷ాజీనితీజా), లక్ష్మణ్, డీకే అరుణ (ఆఐ ంసబీనిజీ), ఈటల తదితరులు సాయంత్రం బీజేపీ అగ్రనేతలతో సమావేశం కానున్నారు. పార్లమెంట్ అభ్యర్థుల ఎంపికపై అధిష్టానంతో బీజేపీ నేతలు చర్చించనున్నారు. మార్చి రెండో వారంలో అభ్యర్థుల ప్రకటన చేయాలని బీజేపీ భావిస్తోంది. హైకమాండ్ వద్ద ఒక్కో నియోజకవర్గం నుంచి మూడు పేర్లతో లిస్ట్ రెడీ చేయనున్నారు. సిట్టింగ్‌లు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, సోయంకు మళ్ళీ అవకాశం లభించనుంది. మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి బీజేపీలో తీవ్ర పోటీ నెలకొంది. మల్కాజ్‌గిరి సీటును ఈటల, చాడా సురేష్ రెడ్డి, పన్నాల హరీష్ రెడ్డి, వీరేందర్ గౌడ్, కూన శ్రీశైలం గౌడ్ తదితరులు ఆశిస్తున్నారు. మహబూబ్‌నగర్ స్థానంలో డీకే అరుణ, శాంతికుమార్, జితేందర్ రెడ్డి మధ్య పోటీ నెలకొంది. ఖమ్మం సీటును పీవీ రమేష్, గల్లా సత్యనారాయణ, రంగా కిరణ్‌లు ఆశిస్తున్నారు. చేవెళ్ళ నుంచి కొండా విశ్వేశ్వరెడ్డి, భువనగిరి నుంచి బూర నర్సయ్య గౌడ్ పోటీ దాదాపు ఖరారు అయ్యారు. బీఆర్ఎస్‌తో పొత్తుపై హైకమాండ్ నుంచి క్లారిటీ తీసుకోవాలని రాష్ట్ర బీజేపీ నేతలు భావిస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# డోన్‌లో టిడిపి జెండా ఎగరవేస్తాం చంద్రబాబుకు గిఫ్టుగా ఇస్తాం





**బేతంచర్ల, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్):**

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లు 2024 ఎన్నికలకు సంబంధించి రాష్ట్రంలో 94 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. అందులో నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ స్థానం మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ని ఖరారు చేయడంతో డోన్ నియోజకవర్గం లోని డోను ప్యాపిలి బేతంచర్ల మండలాలలో టిడిపి శ్రేణులు బాణాసంచా పేల్చి స్వీట్లను పంపిణీ చేశారు బేతంచర్ల పట్టణంలో నంద్యాల కర్నూలు జిల్లాల సర్పంచ్ సంఘంల అధ్యక్షుడు కే.శ్రీనివాసులు యాదవ్ ల ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లో బాణసంచా పేల్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోన్ లో టిడిపిని గెలిపించి తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి చంద్రబాబు నాయుడు కి గిఫ్ట్ గా ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పుట్టపాశం వెంకటేశ్వర్లు,గుటుపల్లి ముల్లా,సిమెంట్ నగర్ సుభాన్,పిల్లి అశ్వత్ నారాయణ,చల్ల మద్దిలేటి స్వామి,నాయిని రామకృష్ణ,రవి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాట మార్చిన చంద్రబాబు నాయుడు

**డోన్, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**



నంద్యాల జిల్లా డోన్ పట్టణ టిడిపి ఇన్చార్జ్ ధర్మారం మన్నె సుబ్బా రెడ్డి కి చంద్రబాబు నాయుడు మొండి చెయ్యి చూపారు. గతంలో డోన్ కేంద్రంగా జరిగిన భారీ బహిరంగ సభలో అభ్యర్థిగా సుబ్బారెడ్డి కరెక్ట్ బుల్లెట్ అన్నారు. కానీ ఈరోజు ప్రకటించిన తొలి జాబితాలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డిని ప్రకటించడంతో సుబ్బారెడ్డి వర్గీయులు మండిపడుతున్నారు. ఈ మూడేళ్లుగా ప్రజలకు దగ్గరయ్యాడు సుబ్బారెడ్డిని కాదని కోట్లకు ఎలా టికెట్ ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## డోన్ పట్టణంలో టీడీపీ శ్రేణులు సంబరాలు





**డోన్, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం అసెంబ్లీ స్థానాన్ని తెలుగుదేశం పార్టీ తరపున కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి కి కేటాయించడంతో కోట్ల, కేఈ వర్గీయులు, జనసేన కార్యకర్తలు డోన్ పట్టణంలో పాదయాత్రగా వెళుతూ కేఈ మాదన్న, మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం బాణాసంచాలు పేల్చి, మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన నాయకులు మాట్లాడుతూ కోట్ల, కె.ఈ, వర్గీయులు, జనసేన కార్యకర్తలు అందరం ఒకటిగా ప్రజల్లోకి వెళ్లి వందకు 100 శాతం కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్కసారం లక్ష్మిరెడ్డి, డోన్ మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ టి ఈ కేశన్న గౌడ్, ఓం ప్రకాష్, సంద్ర పల్లె ఆచారి, ఓబులాపురం శేషిరెడ్డి, భూమా నాగన్న జనసేన నాయకులు ఆలమోహన్ రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడారంలో ప్రబలిన డయేరియా

**ములుగు, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

మేడారం జనజాతరను తలపిస్తోంది. లక్షలాదిగా తరలివచ్చిన భక్తులతో కోలాహలంగా మారింది. ఈ క్రమంలో ఎండవేడిమికి కొందరు నీరసించారు. కొందరికి వాంతులు విరేచనాలు కావడంతో వైద్యసిబ్బంది అప్రమత్తం అయ్యింది. కుంభమేళాను తలపించే రీతిలో లక్షలాది జనం పోటెత్తారు. చివారి రోజు కావడంతో మేడారం వెళ్లేదారులన్నీ కిటకిటలాడుతున్నాయి. ఇంతపెద్దఎత్తున జనం ఒకచోట గుమిగూడటంతో పాటు జంపన్న వాగులో సామూహిక స్నానాలు ఆచరిస్తుండంతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.అలాగే జనం ఒత్తిడికి భక్తులు సొమ్మసిల్లిపడిపోతున్నారు. అలాంటి వారి కోసం మేడారంలో ప్రత్యేక వైద్య శిబిరాలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేశారు. కుంభమేళాను తలపించే మేడారంలో భక్తులు సదుపాయాలు అందించడం ఎంతో కీలకం. అత్యవసర ప్రాథమిక చికిత్స సత్వరం అందించకపోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం పెద్దఎత్తున వైద్య శిబిరాలు ఏర్పాటు చేసింది. మేడారంలోని టీటీడీ కల్యాణమండంపలో 50 పడకల ఆస్పత్రిని సిద్ధం చేసింది. అయితే జాతరకు వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది అశుభ్రమైన తినుబండారాలు, నీరు తాగి డయేరియాకు గురయ్యారని వైద్య బృందాలు వెల్లడించాయి. ఎక్కువ మంది విరోచనాలతో బాధపడ్డారని తెలిపారు. లక్షలాదిగా తరలివచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని వైద్యశాఖ పకడ్బందీగా ఏర్పాట్లు చేసింది. జాతరలో వివిధ ప్రాంతాల్లో 40 ఉచిత వైద్య శిబిరాలతో పాటు ఎమ్జంగ÷న్సీ సమయంలో భక్తుల వద్దకు వెళ్లేందుకు 40 మొబైల్ అంబులెన్సులు, ఇరవై 108 వాహనాలను జాతరలో నిరంతరం భక్తులకు అందుబాటులో ఉంచారు. వీటితో పాటు గ్దదె ల సమీపంలో అన్ని విభాగాలకు చెందిన వైద్య సిబ్బందితో నాలుగు రోజుల పాటు జరిగిన జాతరలో భక్తులకు నిరంతర సేవలందిచారు. భక్తులు సైతం నిరంతర ఉచిత వైద్య శిబిరాల వద్దకు వచ్చి సమస్యలను చెప్పుకొని మందులు తీసుకువెళ్ళారు. ఎండ వేడికి తోడు ఉక్కపోతతో మేడారంభక్తుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెద్దసంఖ్యలో వచ్చిన భక్తులు తోసుకోవడంతో పాటు...గంటల కొద్దీ క్యూలైన్ లో నిల్చుని నీరసించిపోయారు.

## అధిష్టానం ఆదేశిస్తే డోన్ అసెంబ్లీ నుంచి పోటీ చేయటానికి సిద్ధం..

- తెలుగు విజయ్ కుమార్



**డోన్, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేయడానికి విజయవాడలోని ఆంధ్ర రత్న భవన్ కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షులు వీరబోయిన శ్రీనివాస్ యాదవ్ జిల్లా నాయకులు కాదనగండ్ల జంబులయ్య వారి ఆధ్వర్యంలో డోన్ ఎన్.ఎస్.యు.ఐ తెలుగు విజయ్ కుమార్ అప్లికేషన్ ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ డోన్ నియోజకవర్గంలో నివసిస్తు గత పది సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలలో పనిచేస్తూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల, యువకుల, ప్రజల కోసం ఎన్నో రాజీలేని పోరాటాలు చేశామని, ప్రజలలో ఆదరాభిమానాలు సంపాదించుకొని తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నానని వారన్నారు. తమ మొదటి లక్ష్యం రాష్ట్రానికి ప్రత్యేక హోదా అని అయితే ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని వారన్నారు. గత ప్రభుత్వాలు విద్యార్థుల పట్ల యువకుల పట్ల ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేకుండా వారి స్వలాభాల కోసం వారి ప్రచారాల కోసం మాత్రమే పనిచేశారని, నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు శూన్యమని ఇప్పటివరకు నియోజకవర్గంలో పరిశ్రమలను ఏర్పాటు చేయడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని, సరైన విద్య, ఉపాధి లేక విద్యార్థులు, యువకులు చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, అయితే రాబోయే రోజుల్లో ప్రజలు తమని ఆదరిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గానికి పరిశ్రమలు తెచ్చే దిశగా కృషి చేస్తామని, గ్రామాల్లో నుంచి మండలాలకు వచ్చి చదువుకునే విద్యార్థులకు మెరుగైన విద్య, హాస్టల్ వసతులు కల్పించే విధంగా పోరాడుతామని, ఉపాధి కోసం వేరే రాష్ట్రాలకు వలసలు పోకుండా నియోజకవర్గంలో 360 రోజులు ఉపాధి కల్పించే విధంగా పోరాడుతామని, ప్రజలు అనారోగ్య బారిన పడకుండా గ్రామస్థాయి నుంచి నియోజవర్గ స్థాయి వరకు పారిశుధ్య కార్యక్రమాలను చేపడతామని, అభివృద్ధి అంటే ఏమిటో కాంగ్రెస్ పార్టీ చూపిస్తుందని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీ విజయానికి తమ వంతు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అయితే అసెంబ్లీ స్థానానికి డోన్ నియోజకవర్గం నుండి బీసీలకు అవకాశం ఇవ్వాలని కోరుకుంటూ, అధిష్టానం ఆదేశిస్తే ఎన్ ఎస్ యు ఐ డోన్ తెలుగు విజయ్ కుమార్ తన వంతు కృషిచేసి మెరుగైన ఫలితాలను సాధించే దిశగా ముందుకు పోతానని వారు కోరారు.

## ఆటోలో ప్రయాణించిన కేంద్రమంత్రి రూపాల

**హైదరాబాద్, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

పాతబస్తీలో బీజేపీ విజయ సంకల్ప సభలో పాల్గొనేందుకు కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా నగరానికి చేరుకున్నారు. ఉప్పల్ ప్రాంతంలో ఆయన ఆటోలో ప్రయాణించారు. జనాలతో ముచ్చటిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఓ కేంద్రమంత్రి అయి ఉండి ఇలా సాధారణ ప్రయాణికుడిలా ఆటోలో ప్రయాణించడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మరోవైపు.. బీజేపీ చేస్తున్నది విజయసంకల్ప యాత్ర కాదని అది విహారయాత్ర అని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధు సూదన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండునెలల కాలంలో నే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపరంగా సక్సెస్ అయ్యారని చెప్పారు. ప్రజలంతా రేవంత్‌ను హర్షిస్తుంటే బీజేపీ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు.

## 26న నంద్యాలలో జరిగే జయహో బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**బేతంచేర్ల, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్):**



నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈనెల 26వ తేదీన జరిగే జయహో బిసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉమ్మడి జిల్లాల సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు కే. శ్రీనివాసులు యాదవ్, కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు అచ్చెన్నాయుడు, రాష్ట్ర యాదవ్ సంఘం కన్వీనర్ నాగేశ్వర యాదవ్, బీదర్ రవిచంద్ర, టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్,నంద్యాల జిల్లా బిసి సంఘము జిల్లా అధ్యక్షుడు ప్రజా వైద్యశాల మల్లికార్జున,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ తదితర రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు.అదేవిధంగా రెండు జిల్లాల నియోజకవర్గ అభ్యర్థులు ముఖ్య నాయకులు పాల్గొంటారని అన్నారు. కావున జిల్లాలలోని బీసీ నాయకులు ప్రజలు పాల్గొనాలని కోరారు.

## ఈసారి వివేకాను చంపిందెవరో చెప్పి జగన్ ఓట్లు అడగాలి

- కడప జైలు నుంచి విడుదలైన దస్తగిరి సంచలన వ్యాఖ్యలు

**కడప, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్):**




చావడానికైనా సిద్ధమే గానీ.. సీఎం జగన్, ఎంపీ అవినాష్ రెడ్డిల బెదిరింపులకు తలొగ్గేది లేదని మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి స్పష్టం చేశారు. పులివెందులలో ఎంపీ అవినాష్ రెడ్డి ఇంటి పక్కనే తాను నివాసం ఉంటానని, ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. వివేకా హత్యకు సంబంధించి తప్పుచేసి ప్రాయ శ్చిత్తంతో అప్రూవర్ గా మారానని, ఇప్పుడు సీఎం, ఎంపీల మాటలు విని మళ్లీ తప్పు చేసి పాపం మూటకట్టుకో దలచుకో లేదని పేర్కొన్నారు. ఎట్రాసిటీ, దాడి కేసుల్లో నాలుగు నెలలుగా కడప జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న దస్తగిరి బెయిల్ పై శుక్రవారం విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో వివేకా హత్యను అడ్డం పెట్టుకుని జగన్ సానుభూతి తో గెలుపొందారని, ఇప్పుడు అదే కుట్రతో మళ్లీ గెలవాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వివేకా కేసులో అప్రూవర్ గా ఉన్నాననే ఉద్దేశంతోనే కుట్ర పన్ని, కేసుల్లో ఇరికించి వైకాపా పెద్దలు తనను జైలుకు పంపారని చెప్పారు. కడప జైల్లో ఉన్న సమయంలో వివేకా కేసులో నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి తనను కలిశారని డబ్బు ఆశ చూపి రాజీకి రావాలని అభ్యర్థించారని దస్తగిరి తెలిపాడు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । ఫిబ్రవరి । 25 । 2024

జనరల్ న్యూస్ 05

# హ్యాండ్ బాల్ ఛాంపియన్ పశ్చిమగోదావరి





**కర్నూలుకు రజితం, నంద్యాలకు కాంస్యం**

**ముగిసిన రాష్ట్ర స్థాయి మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్**

**నంద్యాల, ఫిబ్రవరి 24 (పీపుల్ మోటివేషన్) :**

52వ రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో పశ్చిమగోదావరి జట్టుకు స్వర్ణం తో ఛాంపియన్షిప్ కైవశం చేసుకుంది. అలాగే కర్నూలు జట్టు రజిత పతకాలు, నంద్యాలకు కాంక్ష పతకాలు దక్కాయి. శనివారం డాక్టర్ కె రామలింగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల సుధాకర్ లు కలిసి ట్రోఫీలు పతకాలు ప్రతిభ పత్రాలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రామాంజనేయులు, నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ మహబూబ్ బాషా కోశాధికారి రాజ్ కుమార్ రెడ్డి, ఆయా జిల్లా క్రీడా సంఘ ప్రతినిధులు లక్ష్మణ్, జాన్ దత్త రావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ముగింపులో రామలింగారెడ్డి మహిళా కళాశాల విద్యార్థులు నృత్య, గేయాలతోవీడ్కోలు పలికారు.



## సమిష్టి కృషితో నంద్యాలను బహుమతిగా అందిస్తాం : ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి కూటమి నుండి పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. టీడీపీ నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజానేత ఎన్ఎండి ఫరూక్ ని ప్రకటించడంతో నంద్యాల టీడీపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా నంద్యాల నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్ఎండి ఫరూక్ ని ప్రకటించడంతో టీడీపీ శ్రేణులు కార్యకర్తల ఆనందానికి అవధులులేవు. నంద్యాల వ్యాప్తంగా ముఖ్య కూడళ్లలో బాణసంచా కాల్చుతూ స్వీట్లు పంచుతూ బైక్ ర్యాలీలు చేస్తూ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ అధిష్ఠానం %ఽ% నారా చంద్రబాబు నాయుడు తన పై పెట్టిన నమ్మకాన్ని ఓమ్ముచేయ్యకుండా, నంద్యాలలో టీడీపీ జెండాను రెపరేపలాడిస్తామని అన్నారు నంద్యాలలో జరిగిన ప్రతి అభివృద్ధి కార్యక్రమం తెలుగుదేశం హయాంలోనే జరిగిందని ఈ సారి ఎమ్మెల్యేగా గెలిచి చంద్రబాబు నాయుడు కి బహుమతిగా అందిస్తామని తెలియజేశారు. గత 42 ఏళ్లుగా పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలియజేశారు. 20 ఏళ్ల తర్వాత నంద్యాల ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తప్పకుండా టీడీపీని గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. నంద్యాల ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారాని నంద్యాలలో 20 ఏళ్ల శిల్పా కుటుంబ అరాచక పాలనను తరిమికొట్టేందుకు నంద్యాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలందరూ ఐకమత్యంగా కలిసి ముందుకువెళ్లి టీడీపీ పార్టీని గెలిపించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు కార్యకర్తలు నంద్యాల ప్రజలు ఎన్ ఎం డి ఫరూక్ ని & వారి తనయుడు ఎన్ఎండి ఫిరోజ్ ని ఆత్మీయంగా కలిసి వారికి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ జంబులా పరమేశ్వరి దేవి అమ్మవారికి ఘనంగా పూజలు




**రుద్రవరం, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

మండల కేంద్రమైన రుద్రవరం సమీపంలోని నల్లమల అటవీ తీర ప్రాంత సమీపంలో వెలిసిన కొంగు బంగారంగా కొలిచే శ్రీ జంబులా పరమేశ్వరి దేవి అమ్మవారికి శనివారం భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ప్రతి ఏడాది సాంప్రదాయబద్ధంగా శ్రీ జంబులా పరమేశ్వరి అమ్మవారి తిరుణాల నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పూజారులు అమ్మవారిని నూతన వస్త్రాలు పూలు ఆభరణాలు పసుపు కుంకుమలతో అలంకరించి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ జంబులా పరమేశ్వరి దేవి అమ్మవారిని కులదైవంగా ఇష్ట దైవంగా భావించే భక్తులు మొక్కుబడులు చెల్లించుకున్నారు. రుద్రవరం గ్రామంతోపాటు పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గుడి నుండి అమ్మవారిని మేళతాళాలతో గ్రామోత్సవం నిర్వహిస్తూ రుద్రవరంలోని గుడికి తరలించారు. ఈ సందర్భంగా భక్తాదులకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## రుద్రవరం చేరిన అహోబిలేసుడు



**రుద్రవరం, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

అహోబిల లక్ష్మీనరసింహ స్వామి పారువేట ఉత్సవాలలో భాగంగా శనివారం అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవ మూర్తుల పల్లకి రుద్రవరం గ్రామానికి చేరింది. దీంతో రెవెన్యూ శాఖ అధికారులు అటవీశాఖ అధికారులు గ్రామ పెద్దలు స్వామివారి పల్లకికి మేళ తాళాలతో ఎదురేగి ఉత్సవమూర్తుల పల్లకిని గ్రామంలోకి తీసుకొని వచ్చారు. స్వామివారి రాకతో గ్రామంలో తిరుణాల వాతావరణం నెలకొంది.

## మార్చి 9న లోక్ అదాలత్ : సీనియర్ జడ్జి తంగమణి



**డోన్, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ పట్టణ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్ నందు న్యాయవాదులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రాహుల్ అంబేద్కర్ అధ్యక్షత వహించగా. మార్చి నెల 9 తేదీన నేషనల్ లోక అదాలత్ జరుగుతుందని అడిషనల్ సీనియర్ జడ్జి శ్రీమతి తంగమణి మేడం వారు తెలిపారు. ఆమె మాట్లాడుతూ రాజీమార్గమే రాజమార్గమని కక్ష దారులు రాజీ పడి కేసులు పరిష్కారం చేసుకోవడానికి ప్రజలకు మంచి మార్గమని. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు చెక్ బౌన్స్ కేసులు ప్రాంసరీ నోటు కేసులు తగాదాలు చేసుకున్న కేసులు భూములకు సంబంధించిన కేసులు ప్లాట్ లకు సంబంధించిన కేసులు తదితర కేసులు రాజీ పడి పరిష్కారం చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అల్లా బకాష్ డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ఉపాధ్యక్షులు శివరామకృష్ణ ప్రధాన కార్యదర్శి శేష సేనరావు కోశాధికారి శ్రీనివాసులు సీనియర్ న్యాయవాదులు వేణుగోపాల్ గౌడ్ రాగుల రాముడు గోపాల్ రెడ్డి యోగానంద రెడ్డి మహమ్మద్ అలీ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దిలేటయ్య క్షేత్రం ఆదాయం రూ.4.91 లక్షలు



**బేతంచెర్ల, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

బేతంచెర్ల మండల పరిధిలోని ఆర్ ఎస్ రంగాపురం గ్రామ సమీపంలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటిస్వామి క్షేత్రం శనివారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున స్వామిఅమ్మవారికి ఆలయ వేదపండితులు ముఖ్య అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు వేకువ జామున అభిషేకాలు, గండా దీపాలు, పుట్టు వెంట్రుకలు మొక్కులు చెల్లించుకున్నారు. రూముల బాడుగలు, సేవ టికెట్లు, లడ్డు ప్రసాదాలు, లీజుల వసూళ్లు, మొదలగు వాటి ద్వారా రూ.4,91,057 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ ఎం.రామాంజనేయులు, ఆలయ చైర్మెన్ బి.సీత రామచంద్రుడు తెలిపారు. కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణము శాంతకుమారి కాలానికి చెందిన కీర్తిశేషులు చింత మద్దిలేటి భార్య చింత కృష్ణవేణి 1.149 కేజీల బరువు గల నాలుగు వస్తువులు వెండి దీపపు సమ్మెలు, వెండి గిన్నెలు, అదేవిధంగా నంద్యాల జిల్లా ప్యాపిలి గ్రామానికి చెందిన ఎరుకలి పెద్దమద్దయ్య 256 గ్రాముల వెండి వస్తువులు విరాళం అందజేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన తాతిరెడ్డి తులసి రెడ్డి



**నంద్యాల, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా నంద్యాల పట్టణంలోని శ్రీ జమ్ముల పరమేశ్వరి దేవస్థానం జమ్మలమ్మ బోనాల పండుగ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీ జంబులా పరమేశ్వరి దేవి సన్నిధానం సన్నిధిలో న్యాయవాది తులసి రెడ్డికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు హారతి ప్రసాదాలు అందించారు. తదనంతరము శాలువాతో సత్కరించి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కాపు సామాజిక వర్గం నాయకుడు చింతల సుబ్బరాయుడుకి కూడా దేవాలయం కమిటీ సభ్యులు ప్రసాదాలు హారతి ఇచ్చారు. వీరితోపాటు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పురుషోత్తం, డా.జి. బాలస్వామి, ఆత్మీయులు, స్నేహితులు, మరియు టీ.టీ.ఆర్ అసోసియేట్ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తో కాంగ్రెస్ లోపాయకారి ఒప్పందం

- **బిజెపి నేత లక్ష్మణ్ ఆరోపణ**

**హైదరాబాద్, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణ సంపద దోచుకున్న బీఆర్ఎస్ నేతలతో కాంగ్రెస్ ప్రభుత్వం లోపాయికారి ఒప్పందం చేసుకుందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. శనివారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.... తెర వెనుక కుట్రలు, కుమ్మక్కు రాజకీయాలు బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు అలవాటు అయ్యాయని ఆరోపించారు. బీజేపీ చెప్పిందే చేస్తుందని.. ఏ విషయనైనా బహిరంగంగా చెబుతుందని అన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# తెలుగుదేశం పార్టీ నాయకుల సంబరాలు

- కేక్ ను కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న టిడిపి, జనసేన నాయకులు,కార్యకర్తలు



**రుద్రవరం, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్):**

మండల కేంద్రంలోని స్థానిక అమ్మవారి శాల పరిధిలో ఆళ్లగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేరు ఖరారు కావడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కేకును కట్ చేసి శనివారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఎల్వి రంగనాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు శనివారం ఆళ్లగడ్డ టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేరు ఖరారు చేయడం మాకు ఎంతో సంతోషకరమన్నారు. అలాగే రానున్న ఎన్నికలలో ఆళ్లగడ్డలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పోలా గురుమూర్తి, అల్లడి చంద్రశేఖర్ యాదవ్, లక్ష్మీకాంత్ యాదవ్, చంద్రమోహన్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, బాలరాజు యాదవ్, వెంకటసుబ్బయ్య యాదవ్, జనసేన పార్టీ నాయకుడు దేవిడ్, తాలూకా ఐ టీడీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ దస్తగిరి, సోషల్ మీడియా ఇంచార్జ్ మొల్కా గుర్రప్ప, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీనివాసపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 1,11114/- విరాళం

**ఆలయ అభివృద్ధికి విరాళము అంద చేస్తున్న దాతలు**



**రుద్రవరం, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

మండలం లోని కొండమాయపల్లి పంచాయతీ వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసినటువంటి శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి దాతలు రూ. 1,11114/- విరాళం అందజేశారు. శనివారం సందర్భంగా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ స్వామి అమ్మవార్లకు విశేష పూజలు అలాగే కుంకుమార్చన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే దూర ప్రాంతాల నుంచి వచ్చినటువంటి భక్తులకు అల్పాహారం ప్రసాదం అన్నదానం ఏర్పాటు చేయడమైందన్నారు. దేవాలయ అభివృద్ధికి నంద్యాల వాస్తవ్యులు గన్నే అశ్వత్ కుమార్ చౌదరి శోభారాణి దంపతులు రూ. 1,11114/- రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎల్ వి రంగనాయకులు, ట్రెజరరి కానాల ఈడిగ నరసింహులు, కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి రఘునాథరెడ్డి పాల్గొన్నారు. దాతలను శాలువా కప్పి మేమెంటో ఇచ్చి సత్కరించడం జరిగిందని అన్నారు.

# పాణ్యం టీడీపీ అభ్యర్థిగా గౌరు చరిత

**పాణ్యం/ కర్నూలు, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**



పాణ్యం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నంద్యాల పార్లమెంటు మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ ఖాజామియ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు నన్నూరులో తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించిన తొలి జాబితాలో పాణ్యం నియోజకవర్గ అభ్యర్థిగా గౌరు చరితని ప్రకటించిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచా కాల్చి, మిఠాయి పంచి సంబారాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పాణ్యం బిసి సెల్ అధ్యక్షులు విజయుడు, పాణ్యం మైనారిటీ కార్యదర్శి హుస్సేన్ సర్కార్, మాజీ మండల కోప్షన్ సభ్యులు షంషుద్దీన్, మండల మైనారిటీ అధ్యక్షులు జాకిర్ హుస్సేన్, పార్టీ నాయకులు వడ్ల బాషా, నూర్ అహ్మద్, షేక్ షేరా, పట్టేల మోహన్, బూత్ ఇన్చార్జిలు డిష్ అంజి, చంద్రబాబు, మద్దిలేటి, త్రివిక్రమ్, నన్నూరు ఉప సర్పంచ్ పద్మావతి, వార్డు సభ్యులు షేక్ షేరు, వెంకట నాయుడు, మధు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తహశీల్దార్ మాధవ కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున

**డోన్, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గంలోని డోన్ పట్టణంలో బదిలీల ప్రక్రియ జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. దాదాపుగా 2024 ఎన్నికల సందర్భంగా ఈ ప్రక్రియ పూర్తి అయ్యిందని చెప్పొచ్చు. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ గతంలో డోన్ పట్టణము తహశీల్దార్ విద్యాసాగర్ బదిలీపై వెళ్ళడంతో నూతన తహశీల్దార్ గా పులివెందులలో పనిచేసిన మాధవ కృష్ణా రెడ్డి రావడం జరిగింది. పులివెందులలో తహశీల్దార్ గా ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన మాధవ కృష్ణా రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించడం జరిగింది. డోన్ లో ఉన్నటువంటి స్థానిక సమస్యల పరిష్కారం కోసం మండల మేజిస్ట్రేట్ గా మీ వంతు బాధ్యత గా కృషి చేయాలని కోరడం జరిగింది అలాగే నూతన తహశీల్దార్ మాధవకృష్ణారెడ్డికి డోన్ పట్టణంలో ఉన్నటువంటి అన్ని రకాల సమస్యలను వివరించాను అని పేర్కొన్నారు ముఖ్యంగా డోన్ మండలంలోని పట్టణం, గ్రామాల్లో ప్రజల తాగునీటి అవసరాలకు సరిపడా నీళ్లు వచ్చేలా రెవెన్యూ యంత్రాంగం చర్యలు తీసుకునేలా చేయాలని కోరారు. ముఖ్యంగా రెవెన్యూ అంశాలకు సంబంధించి పొలాల సరిహద్దులు గుర్తించడంతో పాటు, పొలాల సర్వేను పకడ్బందీగా అమలు చేసి, రైతాంగానికి ఇబ్బందులు లేకుండా ఆన్ లైన్ పేర్ల నమోదు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు ఎదుర్కొనే ప్రధానమైన సమస్య అయిన రస్తదార్లకు సంబంధించిన వివాదాలకు పరిష్కారాలు లభించేలా పొలాల సర్వే పటిష్టంగా నిర్వహించి తద్వారా దేశానికి అన్నం పెట్టే రైతులకు అండగా నిలబడాలని తహశీల్దార్ మాధవ కృష్ణా రెడ్డిని కోరడం జరిగిందని మీడియాకు తెలిపారు. సానుకూలంగా స్పందించిన తహశీల్దార్ కు బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున ధన్యవాదాలు తెలిపారు.



# ఇసుకను విపరీతంగా దోచుకుంటున్న వైసీపీ ప్రభుత్వం

- ప్రకృతి సంపదను, ఇసుకను ఇతర ఖనిజములను దోచేస్తూ లక్షల కోట్లు కూడబెట్టి ఎన్నికల్లో ఖర్చు పెట్టేందుకు సిద్ధమవుతుంది.
- పొద్దుటూరు టీడీపీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి







**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

పొద్దుటూరు మండలంలోని సీతం పల్లె పంచాయతీలో రేగళ్ల పల్లె గ్రామంలో పెన్నా నది ఇసుక తీరాన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ ఇసుక అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రకృతి సంపదను ఇసుకను ఇతర ఖనిజాలను విపరీతంగా దోపిడీ చేస్తూ లక్షల కోట్ల దోపిడి చేసి ఎన్నికల్లో ఖర్చు చేయడానికి సిద్ధమైందని ఆయన పేర్కొన్నారు. రేగలపల్లె, కల్లూరు , హన్లగుత్తి తీరాలలో దాదాపు పది అడుగుల లోతులో ఇసుక తవ్వకాలు జరిగాయని ప్రత్యక్షంగా చూపిస్తూ, దీనివలన చుట్టుపక్కల పొలాలలో రైతులకు మోటర్లకు నీళ్లు అందకపోయే ప్రమాదం ఉందని, అలాగే ప్రజల తాగునీటి బోర్లకు భవిష్యత్తులో అంధకారం ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకుల ధన దాహానికి రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని రైతులకన్నిటికీ కారణం అవుతున్న ఎమ్మెల్యే గారికి ఓటు అనే ఆయుధంతో సమాధానం చెప్పాలని ఆయన ప్రజలను కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేయాలని ఆయన ఈ కార్యక్రమంలో సీతం పల్లె సర్పంచ్ చంద్రమోహన్, లాయర్ చంద్రశేఖర్, కల్లూరు నరసింహారావు, తాళ్లమాపురం అంకిరెడ్డి, పొద్దుటూరు నియోజకవర్గం అబ్జర్వర్ ఏవిఆర్ ప్రసాద్, మాదాసు మురళి, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, మాజీ సర్పంచ్ సాన వెంకట సుబ్బారెడ్డి, వెలువలి పద్మనాభరెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరి, 5 వ వార్డు బొమ్మిరెడ్డి ప్రసాద్, 41 వ వార్డు శూలం శివప్రసాద్, 40 వ వార్డు లక్ష్మీదేవి, 37 వ వార్డు పొట్టి పాటి గంగాధర్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 27 నుంచి మస్తాన్ వలి స్వామి ఉరుసు

**పత్తికొండ, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్):**



పత్తికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో వెలిసిన మస్తాన్ వలి స్వామి ఉరుసు మహోత్సవాన్ని ఫిబ్రవరి 27వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు.. ఫిబ్రవరి 26న గంధం, 27న ఉరుసు మహోత్సవం, 28న జియరత్ ఫాతిహాలు ఉంటాయని అన్నారు. భక్తులు పెద్ద ఎత్తున ఉరుసు మహోత్సవాలలో పాల్గొనాలని కోరారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

# బర్త్ డే వేడుకల్లో పాల్గొన్న విరుపాక్షి



**దేవనకొండ, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

పుట్టిన వేడుకల్లో పాల్గొన్న వీరుపాక్షి దేవనకొండ మండల వైయస్సార్ యువ నాయకుడు చిన్నారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా దేవనకొండ క్రాస్ రోడ్ ప్రేమ్ చాయ్ సెంటర్ దగ్గర కేక్ కటింగ్ కు ముఖ్య అతిథిగా పాల్గొన్న బూసినేని వీరుపాక్షి కేక్ కట్ చేసి కేక్ తినిపించి బర్త్డే విషెస్ తెలియజేశారు. ఈ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ ఎంపికైన క్రీడాకారులకు ఆర్థిక సహాయం వీరుపాక్షి

**ఆలూరు, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**



ఆలూరు పట్టణంకు చెందిన రసూల్,నరసింహ,విజయ్ ముగ్గురు యువకులు రెండు సిమ్లా మరియు ఒకటి పంజాబ్ పోటీలకు రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు సెలెక్ట్ అవడం జరిగింది.. యువకుల ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేని కారణంగా సిమ్లా పంజాబ్‌కు వెళ్లడానికి వ్యయ ప్రయాసల నిమిత్తం ఆలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ పార్టీ ఇంచార్జ్ బుసినే వీరుపాక్షి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విషయం తెలుసుకున్న వీరుపాక్షి వారికి రూ. 20,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. వారికి అన్నివిధాలుగా సహాయసహకారాలు అందిస్తాను అని మనస్ఫూర్తిగా తెలియజేశారు. ఈ సందర్భంగా వీరుపాక్షి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని పెట్టి క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహిస్తునారని నైపుణ్యం కలిగి ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేని క్రీడాకరులకు సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలూరు లింగ,హరి, రమంజి,భాను,హజి,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి సతీమణి పార్థివదేహానికి నివాళి

**మిడుతూరు/ నంద్యాల, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

మిడుతూరు మండలం బన్నూరు గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్ మోహన్ రెడ్డి సతీమణి ప్రతిమ పార్థివదేహానికి శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఓదార్చారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి, శివనాగిరెడ్డి, సుంకేసుల రాముడు, దాసి సుధాకర్‌రెడ్డి, నాగ స్వామిరెడ్డి, బన్నూరు గ్రామస్థులు హాజరై నివాళులు అర్పించారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

ఆదివారం । ఫిబ్రవరి । 25 । 2024



# మేడారం మహా జాతర విజయవంతం

- నేటివరకు భక్తులు వస్‌ఊతనే ఉంటారు
- అధికారులు కూడా ఇక్కడే ఉంటారు
- తక్కువ సమయంలో విజయవంతం చేశాం
- మీడియా సమావేశంలో మంత్రి సీతక్క

**ములుగు, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

మేడారం మహా జాతర విజయవంతమైంది. నాలుగు రోజుల్లో కోటి నలభై లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వరకు మరింత పెరిగే అవకాశం ఉందని మంత్రి సీతక్క తెలిపారు. మేడారం జాతర ముగియ నుండడంతో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. తక్కువ సమయంలోనే జాతరకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. శుక్రవారం వరకు 10వేల బస్ ట్రిప్పులు నడిచాయి. గుండె సమస్యతో వృద్ధురాలు, మరో యువతి జాతరలో మృత్యువాత పడ్డారని, మద్యం సేవించి జంపన్న వాగులో పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు వివరాలను వెల్లడించారు. చిన్నచిన్న ఘటనలు మినహా జాతర విజయవంత మైందన్నారు. అమ్మవార్ల వన ప్రవేశం కాసేపట్లో జరుగనుంది. వనప్రవేశం పూర్తయినా భక్తుల రద్దీ కొనసాగుతుందని చెప్పారు. ఆదివారం వరకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని వివరించారు. 4వేల మంది పారిశుధ్య సిబ్బంది విధుల్లో ఉన్నారని పేర్కొన్నారు. జాతరకు నిధులిచ్చిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, క్యాబినెట్ మంత్రులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. మూడు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా భక్తులు సమ్మక్క, సారలమ్మను దర్శించుకున్నారని అంచనా. తెలంగాణ గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మను దర్శించుకుని నిలువెత్తు బంగారంతో మొక్కులు చెల్లించుకున్నారు. చివరి రోజు దాదాపు 20 లక్షల మంది భక్తులు అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకోనున్నారని భావిస్తున్నారు. అడవి బిడ్డల




జాతరలో అన్నీ తానై నిర్వహించిన మంత్రి సీతక్క జాతర సక్సెస్ కు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. చివరిరోజు సమ్మక్క, సారలమ్మలు వన ప్రవేశానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే వెల్లువలా తరలివచ్చి, భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. గంటల తరబడి క్యూలో నిలబడి మరీ అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. పసుపు, కుంకుమ, ఒడిబియ్యం, నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను తీసుకురావడంతో మేడారంలో మహాజాతర ప్రధాన ఘట్టం ఆవిష్కృతమవుతుంది. ములుగు జిల్లా మేడారానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని చిన్న ఆలయంలో ప్రతిష్టించిన సారలమ్మను జాతరలో మొదటి రోజు సాయంత్రం మేడారంలోని గద్దె వద్దకు చేరుస్తారు. మధ్యాహ్నమే కన్నెపల్లికి చేరుకున్న వడ్డెలు రెండు గంటల పాటు పూజలు చేస్తారు. కన్నెపల్లి గ్రామ ఆడపడుచులు హారతులు ఇచ్చి అమ్మవారిని మేడారానికి సాగనంపుతారు. సారలమ్మ గద్దె పైకి రాకముందే ఏటూర్‌నాగారం మండలంలోని కొండాయి నుండి గోవిందరాజులను, పూనుగోండ్ల నుంచి పగిడిద్ద రాజును అటవీ మార్గం మీదుగా కాలినడకన మేడారానికి తీసుకువచ్చి గద్దెలపై ప్రతిష్టిస్తారు. సారలమ్మ సహా వీరిని తీసుకువచ్చే ముగ్గురు వడ్డెలు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు. అనంతరం వారి వారి గద్దెలపై ప్రతిష్టింపజేస్తారు. రెండోరోజు సమ్మక్క తల్లి సాయంత్రం గద్దెపైకి వస్తుంది. మొదటగా గిరిజన పూజారులు మేడారం సమీపంలోని చిలుకల గుట్టకు వెళ్ళి వెదురు కర్రలు తీసుకొచ్చి గద్దెలపై పెట్టి పూజిస్తారు. ఆ తర్వాత సమ్మక్క పూజా మందిరం నుంచి పసిడి కుండలను తెచ్చి గద్దెలపై నెలకొల్పుతారు. తర్వాత మళ్ళీ చిలుకల గుట్టకు వెళ్తారు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో సమ్మక్కను గద్దెపైకి తీసుకువచ్చే మహాఘట్టం మొదలవుతుంది. తల్లి రూపాన్ని చేతపట్టుకున్న మరుక్షణమే ప్రధాన వడ్డె తన్మయత్వంతో పరుగు పరుగున గుట్ట దిగుతాడు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ తుపాకీతో గాల్లోకి కాల్పులు జరిపి వనదేవతకు ఆహ్వానం పలుకుతారు. సమ్మక్క రాకతో మేడారం మొత్తం శివసత్తుల పూనకాలతో హోరెత్తి ఊగిపోతుంది. దారి పొడవునా భక్తుల జన ప్రవాహం సాగుతుంది..అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడంలో భాగంగా జంతు బలులు ప్రారంభమవుతాయి. కుంకుమ భరణిని గద్దెలపైకి చేర్చిన తర్వాత మహా జాతర లాంఛనంగా ప్రారంభమవుతుంది. గద్దెలపైకి సమ్మక్క-సారమ్మ వనదేవతలు ఆసీనులైన మూడో రోజు భక్తులు పోటెత్తుతారు. ముందుగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన అమ్మవార్లను దర్శించుకుంటారు. కానుకలు చెల్లిస్తారు. వన దేవతలను ఆడపడుచులుగా భావిస్తూ పసుపు, కుంకుమలు, చీరె, సారె, పెడతారు. ఒడిబియ్యం పోస్తారు. తలనీలాలు సమర్పించుకుంటారు. ఎత్తు బంగారం నైవేద్యాలుగా పెడతారు. మేడారం మహాజాతరలో నాలుగోరోజు సమ్మక్కను చిలుకల గుట్టకు, సారలమ్మను కన్నెపల్లికి, గోవింద రాజును కొండాయికి, పగిడిద్ద రాజును పూనుగొండ్లకు కాలనడకన తీసుకెళ్తారు. ఇలా దేవతలు వన ప్రవేశం చేయడంతో మహాజాతర ముగుస్తుంది. సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల సమయంలో ఈ క్రతువు ముగుస్తుంది. సమ్మక్క చిలుకల గుట్టపైకి, సారలమ్మ కన్నెపెల్లికి తరలివెళ్ళిన తర్వాత భక్తులు తిరుగు పయనమవుతారు. మళ్ళీ రెండేళ్ళపాటు భక్తులు తల్లుల రాక కోసం వేచి చూస్తుంటారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే దాడులా

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆరోపణలు



**హైదరాబాద్, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుంది అని కాంగ్రెస్ చెప్తోందని, నిజంగానే ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.. ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలు, ఎదురిస్తే కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ నేత బాల్క సుమన్ మండిపడ్డారు. ఆయన శనివారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. 'జర్నలిస్ట్ శంకర్‌పైన దాడి చేసి హత్య చేసే ప్రయత్నం చేశారు. సాయి రామ్ రెడ్డి హస్తినాపురం కాంగ్రెస్ ప్రెసిడెంట్‌కి చెందిన అనుచరుడు. పథకం ప్రకారం శంకర్‌ను చంపాలని చూశారు. గొడవపడినట్టు ఇద్దరు మహిళలను పెట్టి పథకం ప్రకారం చేశారు. పాశవికంగా శంకర్‌పై దాడి జరిగింది. ఈ దాడిని అందరూ ఖండించాలి. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే దాడులు చేస్తారా?. అక్షరంతో ప్రశ్నిస్తే అయుధంతో దాడులు చేస్తారా?. హత్యలు చేయటమే ఇందిరమ్మ రాజ్యమా?'అని బాల్క సుమన్ ప్రశ్నించారు. ఇది ప్రజా పాలన లాగా లేదు, ప్రతీకారంతో జరుగుతున్న పాలన లాగా కనిపిస్తుంది. సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రమేయం లేకుండా తెలంగాణ వచ్చిందనే ప్రతీకారం ఉన్నట్టు ఉంది. అనేక మందిపై కేసులు నమోదు చేస్తున్నారు. ప్రజలు ఇలాంటి దాడులు గమనించాలి. ప్రజలకు సుపరిపాలన అందించే ఉద్దేశ్యం లేదు. ఇలాంటి దాడులను ఖండిస్తున్నాం'అని క్రాంతి మండిపడ్డారు.

# ఢిల్లీ, గుజరాత్‌లలో ఆప్ కాంగ్రెస్ ఒప్పందం

- ఢిల్లీలో 3 సీట్లకు కాంగ్రెస్ పోటీ
- గుజరాత్‌లో ఆప్‌కు రెండు సీటు కేటయింపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి24(పీపుల్స్ మోటివేషన్) :**

ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీపార్టీ(ఆప్)ల మధ్య సీట్ల పంపిణీ ఖాయమైంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో రెండు పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఈ మేరకు రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం కూడా పూర్తయిందని ఆ పార్టీ నేతలు శనివారం మీడియా సమావేశంలో వెల్లడించారు. పొత్తులో భాగంగా ఢిల్లీలోని 7 సీట్లలో నాలుగింటిలో ఆప్, మూడింటిలో కాంగ్రెస్ పోటీ చేయనుంది.న్యూఢిల్లీ, దక్షిణ ఢిల్లీ, పశ్చిమ ఢిల్లీ, తూర్పు ఢిల్లీల్లో ఆప్ పోటీ చేయనుండగా చాందినీ చౌక్, నార్త్ ఈస్ట్ ఢిల్లీ, నార్త్ వెస్ట్ ఢిల్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ చేయనున్నారు. 2014,2019 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా బీజేపీ ఢిల్లీలోని మొత్తం ఏడు సీట్లను కైవసం చేసుకోవడం విశేషం. కేవలం ఢిల్లీలోనే కాకుండా దేశవ్యాప్తంగా కూడా కొన్ని సీట్లను ఆప్‌కు ఇచ్చేందుకు కాంగ్రెస్ ఓకే చెప్పింది.ఇందులో భాగంగా హర్యానాలో ఒకటి, గుజరాత్‌లో రెండు సీట్ల నుంచి కూడా పొత్తులో భాగంగా ఆప్‌కు కాంగ్రెస్ ఆఫర్ చేసింది. ఈ వారంలోనే ఇండియా కూటమిలోని మరో ప్రధాన పార్టీ సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ)తో కాంగ్రెస్ సీట్ల పంపకం ఖరారైన విషయం తెలిసిందే. పొత్తులో భాగంగా యూపీలో ఎస్పీ 63, కాంగ్రెస్ 17 చోట్ల పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. అయితే కూటమిలోని మరో పార్టీ అయిన తృణమూల్ కాంగ్రెస్ మాత్రం పశ్చిమబెంగాల్‌లోని మొత్తం 42 సీట్లలో తామే పోటీ చేస్తామని చెబుతుండడం ఇండియా కూటమి నేతలను కలవరానికి గురిచేస్తోంది. కాంగ్రెస్ పార్టీ.. ప్రతిపక్షాల ఇండియా కూటమిలో భాగంగా పలు రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై కసరత్తు చేస్తోంది. ఇప్పటికే.. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ, ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీతో సీట్ల సర్దుబాలు కొలిక్కి వచ్చిన విషయం తెలిసిందే. అదే విధంగా గురుజరాత్‌లో సైతం కాంగ్రెస్ పార్టీ ఆప్‌తో సీట్ల పంపకాన్ని ఫైనల్ చేసింది. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ, ఆప్ పొత్తులో భాగంగా పోటీ చేయనున్నాయ. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు రెండు సీట్లను ఆఫర్ చేసింది. ఈ మేరకు ఇరు పార్టీలు అధికారికంగా ప్రకటించాయి. అయితే కాంగ్రెస్, ఆప్ పొత్తుపై పలువురు నేతలు స్పందిస్తున్నారు. తాజాగా అహ్మద్ పటేల్ కూతురు ముంతాజ్ పటేల్ ఎక్స్ 'ట్విటర్' వేదికగా స్పందించారు. 'భారుచా జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ కేడర్‌కు క్షమాపణలు తెలుపుతున్నా. కాంగ్రెస్, ఆప్ పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానం పొందలేకపోయాం. మీ నిరాశను నేను పంచుకుంటాను. మనమంతా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం. 45 ఏళ్ల అహ్మద్ పటేల్ వారసత్వాన్ని వృథా కానివ్వం' అని ఆమె తెలిపారు. గుజరాత్‌లో పొత్తులో భాగంగా భారుచా లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ.. ఆప్‌కు కేటాయించింది. ఈ క్రమంలో మంతాజ్ ఖాన్ ఆ స్థానంపై ఆశపెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంనే ఆమె తన జిల్లా కేడర్‌కు క్షమాపణలు చెప్పినట్లు చర్చ జరుగుతోంది. మరోవైపు.. అహ్మద్ పటేల్ కుమారుడు ఫైసల్ కూడా స్పందించారు. 'నేను మరోసారి కాంగ్రెస్ అధిష్టానాన్ని కలిసి మాట్లాడుతా. నామినేషన్ వేయడానికి ఇంకా చాలా సమయం ఉంది. గాంధీ కుటుంబం నా కుటుంబంతో సమానం. భారుచా లోక్‌సభ స్థానానికి సంబంధించి.. అహ్మద్ పటేల్ కుటుంబానికి ఉన్న సెంటిమెంట్‌ను అధిష్టానం అర్థం చేసుకుంటుందని ఆశిస్తున్నా'అని తెలిపారు. 'పార్టీ నిర్ణయంపై కార్యకర్తలు, నేను సంతోషంగా లేము. ఈ నిర్ణయం తీసుకోకూడదని మేము కోరుకున్నాము. కానీ.. కాంగ్రెస్ హైకమాండ్ తీసుకుంది. కావున మేము దాన్ని అనుసరిస్తాం. పార్టీ నిర్ణయాన్ని నేను, కార్యకర్తలం అనుసరిస్తాం?' అని పేర్కొన్నారు.

# మేడారంలో మొక్కులు సమర్పించిన దొంతి





**నర్సంపేట, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్లని దర్శించుకుని మొక్కులు చెల్లించి గద్దేల వద్ద కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ సమ్మక్క సారలమ్మ తల్లుల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడింది అని అన్నారు. అదే విధంగా తల్లుల దీవెనలు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. వన దేవతలు, మహిమగల తల్లులు ఆని అన్నారు.

# రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్‌గా చిన్నారెడ్డి

**శ్రీరంగాపూర్/వనపర్తి, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్):**

డాక్టర్ జి.చిన్నా రెడ్డికి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సందర్భంగా బాణసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకోవడం జరిగింది. శ్రీరంగాపురం మండల అధ్యక్షుడు బి.రాములు యాదవ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ టాన్ అధ్యక్షుడు బి.గోవింద్, ఉపాధ్యక్షులు విష్ణు, రామచంద్రి, రైతు కమిటీ అధ్యక్షుడు పి. రాములు యాదవ్, మదిలేటి, శీను ఎస్సీ సెల్, రామరాజు, తిరుపతయ్య, చింతలయ్య, మైనార్టీ మండల అధ్యక్షుడు హేఫస్, వెంకటాపూర్ శంకర్ ప్రసాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, సింగిల్ విండో డైరెక్టర్ నరసింహ, జానంపేట అధ్యక్షులు రాజు, షేర్ పల్లె వెంకటేష్ సాగర్, రాముడు, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు బాలకృష్ణ, ఎస్టీ సెల్ మండల నాయకులు శీను, నగరాల గ్రామ అధ్యక్షుడు శ్రీధర్, బాలరాజ్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగాధర్ యాదవ్, అశోక్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సోప్పరి, రమేష్, గంగన్న, బోయ బోకలె సాయిబు, అంజి తదితరులు పాల్గొన్నారు.



# నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష

- పార్లమెంట్ ఎన్నికలకు నోడల్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి
- ఓటు ప్రాధాన్యత,ఓటు హక్కుపై కళాశాలల్లో స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన చేయాలి
- శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలి
- ఎన్నికల విధులలో అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే తీవ్రమైన చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**వనపర్తి, ఫిబ్రవరి 24 (పీపుల్స్ మోటివేషన్) :**

రానున్న పార్లమెంటు ఎన్నికలకు నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను నిబద్ధతతో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో పార్లమెంటు ఎన్నికల సంసిద్ధతపై అదనపు కలెక్టర్ యం.నగేశ్ తో కలిసి నోడల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి విధుల పట్ల దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన విధులను,బాధ్యతలను ఎన్నికల నిబంధనల ప్రకారం బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు.ప్రతి ఒక్క అధికారి ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ప్రతి పేజిని తప్పనిసరిగా చదవాలని సూచించారు.ఎన్నికల విధులు సక్రమంగా పూర్తి చేసేందుకు నోడల్ అధికారులు అవసరమైన సిబ్బందిని ముందుగానే ఎంపిక చేసుకొని వారికి సరైన శిక్షణ ఇవ్వాలని తెలియజేశారు.ఎన్నికల విధుల్లో అధికారులు ఎలాంటి పక్షపాతం,నిర్లక్షం లేకుండా బాధ్యతాయుతంగా పని చేయాలని ఆదేశించారు.వచ్చే వారం రోజుల్లో సెక్టర్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఎన్నికల సమయంలో పోస్టల్ బ్యాలట్ కు సంబంధించి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు.శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. అధికారులంతా సమన్వయం చేసుకొని ఎన్నికల విధులు నిర్వహించాలని,అప్పుడే సమస్యలు రాకుండా చేయవచ్చని చెప్పారు.ఓటు ప్రాధాన్యత,ఓటు హక్కుపై కళాశాలల్లో స్వీప్ యాక్టివిటీ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు,సీ విజిల్,ఫిర్యాదుల స్వీకరణ,పోస్టల్ బ్యాలెట్ అలాగే పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు పలు అంశాలపై నియమింపబడిన నోడల్ అధికారులు వారి విధులు జగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. ఈవీఎంల తరలింపు,అదేవిధంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే సెక్టర్ అధికారులకు వాహనాల కేటాయింపు,పోలింగ్ సిబ్బందికి కావల్సిన వాహనాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు.జీపీఎస్ ట్రాకింగ్ మానిటరింగ్ వాహనాలు కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.నోడల్ అధికారులందరినీ జాయింట్ కలెక్టర్,జిల్లా రెవెన్యూ అధికారి పర్యవేక్షిస్తారని,ఎన్నికల సంబంధిత కార్యకలాపాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం వహించడం,బాధ్యతారహితంగా ప్రవర్తిస్తే చాలా తీవ్రంగా పరిగణించబడుతుందని,అమలులో ఉన్న ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోబడుతుందన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ యం.నగేష్,ఆర్డీవో పద్మావతి, అందరు నోడల్ అధికారులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# టిల్లుస్క్వేర్‌లో అనుపమ అందాల ఆరబోత

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తోన్న చిత్రం 'టిల్లు స్క్వేర్' మల్లిక్‌రామ్ దర్శకుడు. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఈ సినిమా ఓటీటీ రైట్స్ రికార్డ్ ప్రైస్‌కు అమ్ముడయినట్లుగా తెలుస్తోంది. నెట్‌ఫ్లిక్స్ సంస్థ ఈ సినిమా ఓటీటీ హక్కులను రూ. 35 కోట్లకు సొంతం చేసుకున్నట్లుగా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇది నిజమైతే మాత్రం ఈ మధ్యకాలంలో ఏ యంగ్ హీరోకి లేని రికార్డ్‌ను సిద్ధు జొన్నలగడ్డ క్రియేట్ చేసినట్లే. ఎలా అంటే, ఈ మధ్య కాలంలో ఏ కుర్ర హీరో చిత్రానికీ ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడవలేదు. 'డీజే టిల్లు' సక్సెస్ తర్వాత వస్తున్న ఈ సీక్వెల్‌పై మంచి అంచనాలు అయితే ఉన్నాయి కానీ.. ఈ రేంజ్‌లో ఓటీటీ హక్కులు అమ్ముడవుతాయని మాత్రం ఎవరూ ఊహించి ఉండరు. అందుకు కారణం మాత్రం అనుపమ అందాలే అని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు పక్కింటి అమ్మాయిలా కనిపించిన అనుపమ.. ఈ సినిమా విషయంలో మాత్రం ఓ రేంజ్‌లో రెచ్చిపోయి కనిపిస్తోంది. ప్రేమికుల రోజున విడుదలైన ట్రైలర్‌లో ఆ విషయం స్పష్టంగా తెలిసిపోయింది. ట్రైలర్ తర్వాత ఈ సినిమా స్వరూపమే మారిపోయింది. అది ఇలా హక్కుల రూపంలో కనిపిస్తోంది. సిద్ధు జొన్నలగడ్డ కూడా తనదైన నటనతో మరోసారి సినిమాపై అంచనాలను పెంచేశారు. ట్రైలర్‌లో ఆయన చెప్పే ఒక్కో డైలాగ్.. కిర్రాక్ అన్నట్లుగా ఉంది. మొత్తంగా అయితే.. ఓటీటీ రైట్స్‌తో 'టిల్లు స్క్వేర్' మరోసారి వార్తలలో వైరల్ అవుతోంది. మార్చి 29న ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మరి ట్రైలర్‌తో ఇంత హీట్ పుట్టించిన అనుపమ.. సినిమాలో ఇంకేం చేసి ఉంటుందో తెలియాలంటే మాత్రం.. మార్చి 29 వరకు వెయిట్ చేయక తప్పదు.

# ముగ్గురు భామల క్రూ

బాలీవుడ్ భామలు టబు, కరీనా కపూర్ ఖాన్, నేషనల్ అవార్డు విన్నర్ కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'క్రూ'. లూట్‌కేస్' ఫేమ్ రాజేష్ కృష్ణన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాను ఏక్తాకపూర్, రియాకపూర్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాను మార్చి 29న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ముగ్గురు ఎయిర్ హోస్టెస్ గెటప్‌లో కనిపిస్తున్నారు. టబుతో ప్రమాదం అని, కరీనాను దొంగ అని, కృతి సనన్‌ను నకిలీ అని పోస్టర్స్‌కు క్యాప్షన్ ఇవ్వడం సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఎయిర్‌హోస్టెస్‌గా పనిచేస్తున్న ముగ్గురు మహిళల జీవితం ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. ఇక ఈ చిత్రంలో పంజాబీ యాక్టర్ దిల్జీజ్ దోసాంజ్, కపిల్ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.






# బికినీలో అదరగొట్టిన సమంత

టాలీవుడ్ అగ్ర హీరోయిన్ సమంత మరోసారి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. తరుచూ తన రొటీన్ లైఫ్ ఫొటోలను అభిమానులతో పంచుకునే సమంత తాజాగా విడుదల చేసిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పెద్ద రచ్చనే లేపుతున్నాయి. ప్రస్తుతం మలేసియాలో ఓ గ్రాండ్ రిసార్ట్‌లో వేకేషన్ ఎంజాయ్ చేస్తున్న సమంత అక్కడ ఓ చిన్న పాండ్‌లో బికీనిలో స్విమ్ చేస్తూ దిగిన ఫొటోలను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేయగా క్షణాల్లోనే తెగ వైరల్‌గా మారాయి. దీంతో చాలామంది హాలీడేస్ ఎంజాయ్ చేయండి అంటూ కామెంట్స్ పెడుతుండగా మరికొందరు సమంత ఏంటి విడాకుల తర్వాత రోజురోజుకు గ్లామర్ డోస్ పెంచుతుందంటూ నోరెళ్ల బెడుతున్నారు. ఇదిలాఉండగా అనారోగ్య సమస్యలతో ట్రీట్మెంట్ తీసుకున్న సమంత ప్రస్తుతం బయటి దేశాల్లో ఎక్కువగా గడుపుతూ విశ్రాంతి తీసుకుంటుంది. ఇక ఆమె తాజాగా నటించిన బాలీవుడ్ వెబ్ సిరీస్ సిటాడెల్ త్వరలో విడుదల కానుంది.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com